# కార్మిక ఉద్యమనేత బీటీ రణదీవే ఆశయాలను కొనసాగిద్దాం

- సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధవి

**నవతెలంగాణ-వరంగల్**

కార్మిక ఉద్యమ నేత, సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బీటీ రణదీవే ఆశయాలను కొనసాగించాలని సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కాసు మాధవి పిలుపునిచ్చారు. కామ్రేడ్ బిటి రణదీవే 34వ వర్ధంతి వేడుకలు శనివారం కరీమాబాదులో సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అధ్యక్షతన జరగగా మాధవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ కామ్రేడ్ రణదీవే గొప్ప ఆలోచనపరుడని, మార్క్సిజాన్ని వంట పట్టించుకుని కార్మిక పోరాటాలను ఉదతం చేసిన గొప్పమేధావి అన్నారు. శ్రామికులను మహిళలను సంఘటితం చేయడంలో, పురుషాధిపత్య సమాజంలో ఫ్యూడల్ భావజాలా



నికి వ్యతిరేకంగా స్త్రీల హక్కుల కోసం దోపిడీదారులకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసిన గొప్ప నాయకుడు అన్నారు. కార్మికులహక్కులు, కనీస వేతనాల కోసం పోరాడని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మికుల హక్కులను కాలరాస్తూ, పెట్టుబడి, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలకు తూట్లు పొడుస్తుంది అన్నారు. అందుకే మతోన్మాద బీజేపీని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కార్మికవర్గం చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దూరు రవీందర్, మహబూబ్, ఎండిఇస్మాయిల్, ఉడుత మల్లేశం, రాజకుమార్, రాఘవరెడ్డి, యాదగిరి, రాజేందర్‌లు పాల్గొన్నారు.

## ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- అమ్మ ఆదర్శ పాఠశాల పరిశీలన
- మండలంలో కలెక్టర్ ప్రావీణ్య సుడిగాలి పర్యటన



**నవతెలంగాణ-ఖానాపురం**

మండలంలో కలెక్టర్ ప్రావీణ్య శనివారం సుడిగాలి పర్యటన చేసి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలను పరిశీలించడంతో సహా గ్రామ పంచాయతీల ద్వారా ప్రజలకు అందిస్తున్న స్వచ్ఛమైన నీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అశోక్ నగర్ గ్రామంలో నెలకొన్న జిల్లా ప్రాథమిక పాఠశాలతో సహా అంగనవాడి పాఠశాలను పర్యవేక్షించారు. అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అమ్మ ఆదర్శ పాఠశాలను పర్యవేక్షించారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అశోక్ నగర్ గ్రామపంచాయతీ లో ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంకులను పరిశీలించారు. వాటర్ ట్యాంకుల ద్వారా స్వచ్ఛమైన నీరు ప్రజలకు చేరవేస్తున్నారాలేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్నది వేసవి కాలం కావడంతో నీటిఎద్దడి తలెత్తకుండా ప్రజలకు సరిపోను నీటి సరఫరా చేయాలని దానికి అనుగుణంగా తగుచర్యలు తీసుకోవాలని సంబంధిత కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఎంపీఓ పసరగొండ రవి, తహసిల్దార్ కిరణ్ కుమార్, ఏపీఎం సుధాకర్, నీటిపారుదల శాఖ ఏఈ మౌనిక, పలువురు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర చట్టం చేయాలి : ఈసంపెల్లి

**నవతెలంగాణ-పర్వతగిరి**

వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి అని తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యద ర్శి ఈసంపెల్లి బాబు, రాష్ట్ర క మిటీ సభ్యులు కొరబోయిన కు మారస్వామి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బానోతు మోహన్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమావేశం ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడారు. కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారన్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం ఈ మధ్యలో ప్రకటించిన మద్దతు ధరలు ఏమాత్రం రైతులకు గిట్టుబాటుగా లేవని వాటిని వెంటనే పునసమీక్షించి పత్తికి క్వింటాకు రూ.13వేలు, వరికి క్వింటాకు రూ.4వేలు, మొక్కజొన్నకు క్వింటాకు రూ.3వేలు ధరలు నిర్ణయించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతాంగం ప్రభుత్వ విధానాలను ప్రతిఘటిస్తూ గిట్టుబాటు ధరచట్టం కోసంచేస్తున్న పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం అణిచివేయడం కోసం చూడడం దారుణమన్నారు.

వ్యవసాయానికి నష్టం చేకూర్చే విద్యుత్ సవరణ బిల్లును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు ఇచ్చిన హామీ మేరకు గుర్తింపు కార్డులు జారీచేయడంతో పాటు రైతు భరోసా పంటరుణాల సౌకర్యం కల్పించాలని కోరారు. కల్తీ విత్తనాలతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని కల్తీ విత్తనాలను నివారించడం కోసం విత్తన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని సరసమైన ధరలకు విత్తనాలు రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశా రు. ఈ సమావేశంలో మాదాసి యాకూబ్, జంగా మల్లిఖార్జున్, లావుడి యా కిషన్, కొల్లూరి రవి, నునావత్ బాలు, దేవేందర్‌లు పాల్గొన్నారు.

## మీ సేవాల కేంద్రాల్లో అధిక ఫీజులు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు : డీసీఎల్



**నవతెలంగాణ-నర్సంపేట**

మీ సేవా కేంద్రాల్లో కార్మి కుల వద్ద అధిక ఫీజులు వసూ ళ్లచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీఎల్ రమేష్‌బాబు అన్నారు. శనివారం వాసవీ కళ్యాణ మండపంలో మీసేవల ఈఎండీ రాజ్‌కుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సమావేశంలో డీసీఎల్ రమేష్‌బాబు మాట్లాడారు. ఇటీవల మీసేవ నిర్వాహకులపై అందిన ఫిర్యాదుల విచారణ చేపడుతున్నామన్నారు. మీ సేవా నిర్వాహకులు ఏజెంట్‌లను నియమించుకొని కేంద్ర కార్మికశాఖ ద్వారా మంజూరు చేయాల్సిన కార్మికనమోదును గ్రామాల్లో తిరుగుతూ చేపడుతున్నారని త మ దృష్టికొచ్చిందన్నారు. కార్మికకార్డులు ఆన్‌లైన్‌కై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. కార్మికశాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలకు ధరఖాస్తు చేసుకొనే ఆన్‌లైన్‌చే ధరఖాస్తు చేసుకొనే వెసులు బాటు కల్పిస్తామన్నారు. ఇందు కోసం రూ.38 మాత్రమే ఫీజు చెల్లించాలన్నారు. కార్మిక కుటుంబంలో డెలివ రీ, మ్యారేజీ, సహజ మరణం వంటి ధరఖాస్తుల పేరిట రూ. 500ల నుంచి రూ.800 వరకు వసూళ్లచేస్తుండడం తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. ఇకపై దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని ఆన్‌లైన్‌లో చేసిన ధరఖాస్తులను నేరుగా కార్మిక కార్యాలయంలో అందజేసి సిబ్బం దిచే రశీదు తీసుకోవాలని సూ చించారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయుసీ) జిల్లా కార్యదర్శి మియాపురం గోవర్ధన్, పాలడుగుల రమేష్, మోడెం మల్లేశం పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఇక టిఆర్ఎస్ ...పేరు మార్పుకు కసరత్తు




- 'ఎర్రబెల్లి' వ్యాఖ్యలతో స్పష్టత

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)ను మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)గా మార్చడానికి ఆ పార్టీ రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. బీఆర్ఎస్‌గా నామకరణం చేసి జాతీయ పార్టీగా ప్రకటించిన ఆ పార్టీ అధినేత కేసీఆర్ టీఆర్ఎస్‌ను మళ్లీ ప్రాంతీయ పార్టీగా కొనసాగిస్తారా ? లేక జాతీయ పార్టీగా కొనసాగిస్తారా ? అన్నది తేలాల్సి వుంది. బీఆర్ఎస్‌గా పార్టీ పేరును మార్చాక మహారాష్ట్రలో పలు బహిరంగసభలను నిర్వహించారు. ఆ రాష్ట్రంలో పలువురు కీలక నేతలు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడిపోయిన నేపథ్యంలో మహారాష్ట్రలో నేటి వరకు పార్టీ కార్యక్రమాలు జరగడం లేదు. జాతీయ పార్టీ అని ప్రకటించిన నేపథ్యంలో ఆపార్టీ నేతలు నేటి వరకు మహారాష్ట్రలో పార్లమెంటు అభ్యర్థులను సైతం రంగంలోకి దింపుతున్నట్లు నేటి వరకు ప్రకటన లేకపోవడం గమనార్హం. జాతీయ పార్టీ అని బీఆర్ఎస్ పేరును ప్రకటించినా, ఆ దిశగా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థులను నేటికీ ఖరారు చేయకపోవడంతో ఇక టీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీగానే కొనసాగే అవకాశాలున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)ను తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)గా మార్చడానికి ఆ పార్టీ రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. శనివారం పాలకుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రైతుదీక్షలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వ్యాఖ్యలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. టీఆర్ఎస్‌ను జాతీయపార్టీగా మార్చుతూ బీఆర్ఎస్‌గా మార్చిన విషయం విధితమే. ఈ క్రమంలో మహారాష్ట్రలోని నాగ్‌పూర్, సోలాపూర్‌లలో భారీ బహిరంగసభలను నిర్వహించారు. పలువురు కీలక నేతలను సైతం బీఆర్ఎస్‌లో చేర్చుకున్న విషయం విధితమే. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోవడంతో బీఆర్ఎస్‌గా పేరు మార్చడం వల్లే నష్టం జరిగిందని ఆ పార్టీలోని పలువురు నేతలు భావిస్తున్నారు. తెలంగాణ పేరు సెంటిమెంటుగా పార్టీకి కలిసివచ్చిందని, పార్టీ మార్పుతో తీవ్ర నష్టం జరిగిందని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఈ క్రమంలో ఓటమి నేపథ్యంలో జరిగిన సమీక్షా సమావేశాల్లో ఈ మేరకు పార్టీ నేతలు పార్టీని టిఆర్ఎస్‌గానే కొనసాగించాలని కోరారు.

### మళ్లీ టీఆర్ఎస్‌గానే..

రాష్ట్రంలో అధికారం కోల్పోయిన నేపథ్యంలో బీఆర్ఎస్‌ను తిరిగి టీఆర్ఎస్‌గా మార్చడానికి నాయకత్వం నిర్ణయం తీసుకున్నట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలను బట్టి స్పష్టమవుతుంది. ఉద్యమం నాటి నుండి తెలంగాణ పేరిట పార్టీ పెట్టడంతో ప్రతి ఎన్నికల్లో ఆ పేరుతో కలిసి వచ్చిందని, పేరును మార్చడం వల్లే ఓటమిపొందామని భావిస్తున్న నేతలు లేకపోలేదు.

### టీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీగానే..?

బీఆర్ఎస్ పేరును మార్చి మళ్లీ టీఆర్ఎస్‌గా చేస్తే ఇక ప్రాంతీయ పార్టీగానే కొనసాగే అవకాశాలున్నట్లు కనిపిస్తుంది. జాతీయ పార్టీగా కొనసాగాలని మాజీ సీఎం కేసీఆర్ భావిస్తే ఇప్పటికే మహారాష్ట్రలో, ఆంధ్రప్రదేశ్‌లో పార్లమెంటు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించాల్సి వుండింది. ఇప్పటికీ ఆ దిశగా బిఆర్ఎస్ నాయకత్వం యోచించకపోవడం గమనార్హం. ఒకానొక దశలో బీఆర్ఎస్‌లో మహారాష్ట్రలో, ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున నేతలు చేరారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయాక నేటికీ ఆ రెండు రాష్ట్రాల్లో బిఆర్ఎస్ కార్యక్రమాల ఊసే లేదు. మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తామని సైతం నాయకత్వం ప్రకటించిన విషయం విదితమే. జాతీయ పార్టీగా ఎదగాలంటే పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయాల్సి వుండగా, ఇప్పటి వరకు బీఆర్ఎస్ నాయకత్వం ఆ దిశగా ఆలోచించకపోవడంతో ఇక పార్టీని ప్రాంతీయ పార్టీగానే కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో లేకుండా ఇతర రాష్ట్రాల్లో పార్టీని విస్తరింపచేయడం సాధ్యం కాదన్న అభిప్రాయంతో పార్టీ శ్రేణులున్నాయి.

దీంతో ప్రస్తుం పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేసే ప్రయత్నంలో రాష్ట్ర నాయకత్వం వుంది.

# బోనస్ ఇచ్చే వరకు కాంగ్రెస్‌వారిని ఊళ్లలో అడుగుపెట్టనివ్వం



- ఉత్తమ్ నీళ్లను ఎత్తుకపోయినా ఇద్దరు మంత్రులకు సోయి లేదు
- ఎండిపోయిన పంటలపై ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలి
- రైతులను ఆదుకొనేంత వరకు నిరసనలు
- రైతు నిరసన దీక్షలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నవతెలంగాణ-నర్సంపేట**

కాంగ్రెస్ బోనస్‌హామీ బోగస్ అని తేలిపోయింది. రూ.2లక్షల రుణమాఫీ, రైతుబంధు పేరిట ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసగించిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరసన దీక్షలో సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పంటలపై బోనస్ ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ మెనిఫెస్టోలో పేజీ నెంబర్8 ద్వారా హామీనిచ్చిందని ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. కిందటి ఖరీఫ్‌సీజన్ ఇవ్వలేదు, యాసంగికి ఇస్తమనే నమ్మకం కూడ లేకుండ పోయిందన్నారు.

రుణమాఫీ, రైతుబంధు, బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయకపోతే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు ఊర్లల్లో అడుగు పెట్టనివ్వరని స్పష్టం చేశారు. కిందటి బీఆర్ఎస్ పాలనలో నీళ్లిచ్చినట్టే వస్తాయని ఎంతో ఆశతో రైతులు పంటలను సాగు చేశారని తీరానీళ్లందక పంటలు ఎండిపోయే పరిస్థితికి చేరుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో ఉగాదికి ముందే నియోజకవర్గంలోని 292 చెరువులను మత్తడి పోయించామన్నారు. ఈ సారి మత్తడి కాదు కదా చెరువుల్లో నీళ్లకూడా కన్పించ పోయాయన్నారు. డీబీఎం 38,40, 48 కాల్వల సామర్థ్యంలో సగంనీళ్లను కూ డా ఇప్పటి వరకు ఇవ్వలేకపోయారన్నారు. ఎల్ఎండీ కింద ఉన్న కాకతీయ కాల్వ ద్వారా సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తన ప్రాంతానికి నీళ్లను తీసుకపోతున్నా ఇక్కడి ఇద్దరు కొండ సురేఖ, సీతక్కకు, ఎమ్మెల్యేలకు సోయిలేకుండ పోయిందన్నారు.

కాల్వల కింద ఓటీలెక్కడొన్నాయో మంత్రులకు తెలియవని ఎద్దేవ చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అవగాహన లేని అసమర్థులని విమర్శించారు. ఇక ఇక్కడి ఎమ్మెల్యే అయితే పాకాల ప్రాజెక్టు బోగస్ అని, దొంగజీవోలని అంటూ తనపై చీటింగ్ కేసులు కూడా పెట్టారన్నారు అదే ప్రాజెక్టు కింద నీళ్లను విడుదల చేసినట్టే చేసి చేతులెత్తాశాడన్నారు. ఇటీవల ఉన్నఫలంగా నీళ్లను నిలుపుదల చేశారని, పాకాల, రంగయ్య, మాధన్నపేట చెరువల కింద వేలాది ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో మంజూరైన గురిజాల, ద్వారకపేట, కొండాపురం గ్రామాల సబ్ స్టేషన్‌ల నిర్మాణం ఊసేత్తడం లేదన్నారు. ఇకపోతే కాంగ్రెస్ హామీల్లోని కౌలురైతులు, రూ.2లక్షల రుణ మాఫీ ఏమైందో తెలియకుండా పోయిందని రైతు బంధు డబుల్‌గా పెంచుతామన్నారు. ఇవి ఎక్కడకు పోయాయో ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడి లేని విధంగా నాడు కేసీఆర్ చొరువతో తీసుకొచ్చిన వ్యవసాయ యాంత్రీకరణ పైలెట్ ప్రాజెక్టు కింద రూ.75 కోట్లను తీసుకొస్తే ఇప్పటి వరకు ఊసే ఎత్తడం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంకా రూ.7.75 కోట్లు సబ్సిడీ నిల్వగా ఉందని, దాదాపు 30 వేల మంది రైతులకు ఆధునిక పరికరాలను పంపిణి చేసే అవకాశం ఉన్నా ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం దుర దృష్టకరమన్నారు. ఇటీవల రైతులు చెల్లించిన డీడీలు వాపస్ తీసుకోవాలని అధికారులచే ఒత్తిడి తీసుకరావడం రైతులపై ఏపాటి చిత్తశుద్ది ఉందే తెల్పుతుందన్నారు. ఈ మూడు నెలల్లోనే నర్సంపేట అభివృద్ధి విధ్వంసమైందని, అధికారులు స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితిలేదని ఇక మొదలైంది పోస్టుంగిలు భవిష్యత్‌లో ఎటు పోతుందో చూడాలని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ది వచ్చే వరకు, రైతులను ఆదుకొనేంత వరకు రాబోయే రోజుల్లో నిరసనలు చేపట్టి ఎండగడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీలు పెద్ది స్వప్న, పత్రి నాయక్, నాయకులు నాగెల్లి వెంకట నారాయణ, భానోతు సారంగపాణి, కొమ్ము రమేష్ యాదవ్, బాల్నే వెంకన్న, భద్రయ్య, సుకునే రాజేశ్వరావు, పొన్నం మొగిళి, కొడారి రవి, కదారి కుమారస్వామి, రాయిడీ దుష్యంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేటర్లకు నేటికి అందని 'అభయహస్తం' భృతి

- పని చేయించుకుని చేతులెత్తేసిన అధికారులు
- పైసల కోసం తాత్కాలిక ఆపరేటర్లు ఎదురుచూపులు

**నవతెలంగాణ-ఖానాపురం**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ప్రజలకు అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో 'అభయహస్తం' పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చి ఆరు గ్యారెంటీలకు సంబంధిత దరఖాస్తులను ప్రజల నుండి సేకరించింది. సేకరించిన దరఖా స్తులను అంతర్జాలంలో పొందుపరిచేందుకు కం ప్యూటర్ ఆపరేటర్ల అవసరం ఉన్నందున, కొంత మంది ఆపరేటర్లను తాత్కాలికంగా వినియోగించుకొని ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తిచేశారు. అనంతరం ఆపరేటర్లు సకాలంలో పని పూర్తి చేయడంతో వారికి చెల్లించాల్సిన రుసుము చెల్లించకుండా వదిలించుకున్నారనే వాదనమండలంలో నెలకొన్నది.

వివరాల్లోకి వెళితే మండలంలో అభయహస్తం దరఖాస్తులు సుమారు 11 వేల పైచిలుకు స్వీకరించారు. జిల్లా అధికారులు మండలానికి కొన్ని ప్రత్యేక లాగిన్లుఏర్పాటు చేసి, అట్టి దరఖాస్తులను అధికారులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని, ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసిన ఒక దరఖాస్తునకు కొంత మొత్తం చెల్లిస్తామని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. హుటాహుటిన మండల అధికారులు గ్రామాల నుండి స్వీకరించిన అభయహస్తం దరఖాస్తులను తాత్కాలిక కంప్యూటర్ ఆపరేటర్ల సహకారంతో పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం జిల్లా స్థాయి నుండి 52 ప్రత్యేక లాగిన్లు ఏర్పాటు చేశారు. అధికారులు సూచించిన ప్రకారం తాత్కాలిక కంప్యూటర్ ఆపరేటర్ల సహకారంతో కొన్ని గ్రామాలను బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూ టర్లు ఏర్పాటు చేసి ఆపరేటర్ల సహకారంతో రాత్రి పగలు పనిచేయించి పూర్తిచేశారు. మరికొన్ని గ్రామాలను మండల స్థాయిలో పనిచేస్తున్న వివిధ శాఖల కంప్యూటర్ ఆపరేటర్ల సహకారంతో పూర్తి చేయించారు. మండలంలో స్వీకరించిన అభయహస్తం మొత్తం10746 దరఖాస్తులనుఅంతర్జాలంలో పొందుపరిచారు. దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ మా త్రం పూర్తయింది కాని అధికారులు ఇచ్చిన హామీ మాత్రం అలాగే ఉండిపోయింది. దరఖాస్తు ఆన్లైన్ ప్రక్రియ పూర్తికాబడి నెలలు గడుస్తున్నా కానీ ఇంతవరకు సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్లకు అధికారులు పైసలు ఇచ్చిన పాపాన పోలేదు. ఎక్కువ దరఖాస్తులు ఆన్లైన్ చేస్తే ఎంతో కొంత జీవనోపాధికి ఆసరా అవుతుందనే ఉద్దేశంతో రాత్రనకా పగలనకా కష్టపడి పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్ల పరిజ్ఞానాన్ని వినియోగించుకొని గాలికి వదిలేసారు.

ఈ విషయమై ఆపరేటర్లు అధికారులు చుట్టూ తిరిగి ఎన్నిసార్లు అడిగినను సరిఅయిన సమాధానం రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభోత్సవంలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సైతం ప్రజాపాలన నిర్వహణ ఖర్చులను ముందుగానే మంజూరు చేశారని బహిర్గతంగానే ప్రకటించారు. హామీ ఇచ్చిన అధికారులు ఆపరేటర్లకు ఎందుకు డబ్బులు చెల్లించడం లేదు ? లేక జిల్లా నుండి నగదు మంజూరు కాబడి మండల స్థాయి అధికారులు వాడుకున్నారా ? అనే సందేహం ఆపరేటర్ల మదిలో నెలకొన్నది. గ్రామస్థాయిలో ముందు పడి పని చేయించిన పంచాయతీ కార్యదర్శులు ఆపరేటర్లకు సమాధానం చెప్పలేక ముఖం చాటేసే పరిస్థితి నెలకొన్నది.

ఇకనైనా సంబంధిత జిల్లా అధికారులు చొరవ



చూపి ఆపరేటర్లను గాలికి వదిలేయకుండా చేసిన పనికి తగ్గ ఫలితం అందజేయాలని ఆపరేటర్లు కోరుతున్నారు.

### ఇంతవరకు పైసలు చెల్లించలేదు : దేవరకొండ శ్రీకాంత్, తాత్కాలిక ఆపరేటర్

అభయ హస్తం దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరచాలని ఒక దరఖాస్తుకు రూ.15లు చెల్లిస్తామని అధికారులు నమ్మ పలికి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. రాత్రి పగలు కష్టపడి సుమారు 500పై చిలుకు అభయ హస్తం దరఖాస్తులను ఆన్లైన్ పూర్తి చేశాను.

### అభయ హస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియలో సహకరించా : ఏరుకొండ శ్రీనివాస్, మండల సమైక్య ఆపరేటర్

అభయ హస్తం దరఖాస్తులను ఆన్లైన్ లో పొందుపరచాలని ఉన్నత అధికారులు సూచించారు. మండల సమైక్య కార్యాలయంలో పనిచేసుకుంటూ సహకరించిన ప్రతి ఆపరేటర్లకు దరఖాస్తుకు కొంతమేరకు నగదు ఇస్తామని చెప్పడంతో సుమారు 300 దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరిచి అధికారులకు సహకరించాను.

## మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్



**నవతెలంగాణ-గీసుగొండ**

ఏటా ప్రభుత్వం నుంచే వచ్చే నిధులతో ఆయా పాఠశాలకు కావాల్సి న మౌలిక వసతులను కల్పించి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మండలంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూ ల్‌లో అమ్మఆదర్శ పాఠశాలల విధివిధానాలపై ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యా ర్థుల సౌకర్యార్థం పాఠశాలలో విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు, పాశుద్ధ్యపనులు వారికి కావాల్సిన మౌలికవసతులు ఏర్పాటు చేయవలసిన బాధ్యత అమ్మ ఆదర్శ కమిటీలపైన ఉందన్నారు. అమ్మ ఆదర్శ కమిటీలో చైర్మన్‌గా వివో అధ్యక్షురాలు, కన్వీనర్‌గా హెచ్ఎం, విద్యార్థుల తల్లులు ఉండేలా కమిటీలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో, ఎంఈఓ, వాసంతి, సత్యనారాయణ, రవీందర్ ఏఈ సుధాకర్, ఏపిఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని సంక్షోభం నుండి రక్షించుకుందాం

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**

**నవతెలంగాణ-కాశిబుగ్గ**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధాల నుండి రైతులను రక్షించుకుం దామని తెలంగాణ రైతు సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నగరంలోని అబ్బనీ కుంటలో శనివారం ఈనెల 26న వరంగల్ నగరంలో జరుగుతున్న రైతు సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచీకరణలో భాగంగా అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థల ఆదేశిత విధానాల అమలు కారణంగా బహుళ జాతి, కార్పొరేట్ గుప్త పెట్టుబడిదారుల అనుకూల రైతు వ్యతిరేక విధానాల అమలు చేయడానికి ఏమాత్రం వెనుకాడకపోవడం వలన వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఓదెల రాజయ్య, అంబయ్య హంసల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, దామోదర్ రెడ్డి, విజేందర్, రవీందర్, ఎల్లయ్య, సుధాకర్, ప్రభాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**నవతెలంగాణ-కాశిబుగ్గ**



సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 14వ డివిజన్ సుందరయ్య నగర్ లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది సుందరయ్య నగర్ పరిసర ప్రాంత ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని సందర్శించిన వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఆరోగ్యంపై తగిన శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైద్యులు లక్ష్మీనారాయణ, గోపాల్ రావు, సుందరయ్య నగర్ ప్రభుత్వ హెచ్ఎం మంజుల, ప్రతినిధులు మల్లారెడ్డి, సదానందం, సంజీవరావు, నరసింహారావు, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల రైతు నిరసన దీక్ష

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలకేంద్రంలో కేసీఆర్ కేటీఆర్ ల పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన రైతు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు ఏర్పుల శ్రీనివాస్, వివేక్, దండు అశోక్, కొల్లూరు వెంకటేశ్వర్లు, బూర శ్యామ్, జంగిలి యాకయ్య, పిండి వెంకటేశ్వర్లు, బుర్ర యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
2
ఆదివారం | ఏప్రిల్ 7, 2024 | www.navatelangana.com

# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కి మహిళల ఆందోళన



**నవతెలంగాణ-కమలాపూర్**

గత రెండు నెలలుగా తాగునీరు రావడంలేదని మండల పరిషత్, గ్రామ పంచాయితీ కార్యాలయాల ఎదుట కమలాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీవాసులు ఖాళీ బిందెలతో బైఠాయించి ఆందోళన చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ దగ్గరలోని బీసీకాలనీ వాసులు ఖాళీ బిందెలతో ఎంపీడీవో కార్యాలయం, స్థానిక గ్రామ పంచాయితీ ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. బీసీకాలనీ నివాసులు తెలిపిన వివరాల ప్రకారం గత రెండు నెలలుగా బీసీకాలనీలో తాగునీరు సరఫరా చేయడం లేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ మహిళలు సుమారు రెండు నెలల నుండి త్రాగు నీరు సరఫరా లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారుల ముందు వాపోయారు. అధికారులకు మా సమస్యపై ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నీటిని సరఫరా చేయాలని ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుకుని నిరసన చేపట్టారు. లేని యెడల అవసరమైతే కలెక్టరేట్ ను ముట్టడిస్తామని ,స్థానిక బస్టాండ్ లో 500 మందితో రోడ్డు ను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా అడిషనల్ కలెక్టర్ నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన మిషన్ భగీరథ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నీటిఎద్దడి నివారణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం,తాగునీటి సరఫరా మూడు రోజులకు ఒకసారి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**మూడురోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం : ఎంపీడీవో**

బీ సీ కాల నీ సందర్శించి తాగునీటి సమస్య ఏర్పడకుండా మూడు రోజులలో పరిష్కరిస్తామని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. ఇప్పటివరకు నీటి సమస్యలు మా దష్టికి రాలేదని సమస్యను మూడు రోజులలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కాలనీ వాసులు శాంతించారు.

# తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- ప్రత్యేకాధికారి డాక్టర్ బి.గోపి




**నవతెలంగాణ-సుబేదారి**

వేసవికాలం దృష్ట్యా తాగునీటి సరఫరాలో ఎక్కడకూడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్నీ చర్యలు తీసుకోవాలని, అందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని దాని ప్రకారం జిల్లాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు, వరంగల్ ఉమ్మడి జిల్లాకు తాగునీటి సరఫరా పరిశీలన పై నియమితులైన ప్రత్యేకాధికారి డాక్టర్ బి.గోపి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపుహాల్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో తాగునీటి సరఫరాపై వివిధశాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు నియమితులైన తాగునీటి సరఫరా ప్రత్యేకాధికారి డాక్టర్ గోపి మాట్లాడుతూ గ్రామాలు, ఆవాసాలకు తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా తాగునీటి సరఫరా జరగాలన్నారు. బోర్లు,చేతి పంపులు, బావుల ద్వారా తాగునీరు ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేవనిపేర్కొన్నారు. వేసవి కాలం దష్ట్యా తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వాటిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలన్నారు.బోర్లు, చేతి పంపులు, పైపులైన్ల మరమ్మతులతో పాటు కొత్తవి కూడాచేపట్టాలని, అవసరమైన చోట వ్యవసాయ బావుల ద్వారా తాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గత సంవత్సరాల కంటే ఈ సంవత్సరం తక్కువగా వర్షపాతం నమోదయిందని, దీనివలన భూగర్భ జలాలు అడుగంటాయని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రజలకు తాగునీరు అందే విధంగా అన్ని చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. మండలాలకు నియమితులైన ప్రత్యేకఅధికారులు ప్రతిరోజు తాగునీటిసరఫరా, నిర్వహణపై సంబంధిత అధి కారులతో సమీక్షను నిర్వహించాలన్నారు. అధికారులు సమీక్షలు నిర్వహించి తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బోర్లు, చేతిపంపులు, అవసరమైన చోట వ్యవసాయ బావుల ద్వారా తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని 13 మండలాల్లో తాగునీటి సరఫరాకు గ్రామపంచాయతీల వారిగా కార్యాచరణ ప్రణాళికతో తాగునీటి సరఫరాకు అన్నిచర్యలు చేపట్టినట్టు తెలిపారు. నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో వ్యవసాయ బావుల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ఒక కోటి రూపాయలు నిధులతో పదమూడు వందల చేతి పంపులు, బోర్ వెల్స్, పైపులైన్లు, తదితర మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సర్వరోగ సంబంధించి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ధర్మసాగర్ నుండి మూడు ఫిల్టర్ బెడ్ల ద్వారా వరంగల్ మహానగరంలోని 66 డివిజన్లకు తాగునీటి సరఫరా జరుగుతుందన్నారు. ఏజెన్సీ ద్వారా ఎప్పటికప్పుడు లీకేజీలు,మరమ్మతు పనుల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటర్ ట్యాంకర్ల ద్వారా నగరంలో తాగునీటి సరఫరాను నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు.

వేసవిలో తాగునీటి సరఫరా కు సంబందించి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించినట్లు తెలిపారు. పైపులైన్ల మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లాలో తాగునీటి సరఫరా, నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను గురించిన వివరాలను హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా వివరించారు.

ఈ సమీక్షా సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల లోని వివిధ మండలాలు, గ్రేటర్ వరంగల్ నగరంలో తాగునీటి సరఫరాకు తీసుకుంటున్న చర్యలపై ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు వివరించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో నాగ పద్మజ, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ, మున్సిపల్ కార్పొరేషన్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పై అవగాహన కల్పించాలి : కలెక్టర్



**నవతెలంగాణ-సుబేదారి**

తీవ్రమైన ఎండ వల్ల ఎదురయ్యే వడదెబ్బ, ఇతర ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. శనివారం వడదెబ్బ లక్షణాలను తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఏఎన్ఎంలు,ఆశలు తమ పరిధిలో అవగాహన కార్యక్రమాలు కల్పించాలని పేర్కొన్నారు. ప్రజలు ఎండ తీవ్రతకు అనుగుణంగా తమ పనివేళలు మార్చుకోవాలని వీలైనంత వరకు మధ్యాహ్నం పూట విశ్రాంతి తీసుకోవాలని తన వెంట త్రాగునీరు తీసుకొని వెళ్లాలని చెప్పారు. ముఖ్యంగా వద్ధులు చిన్న పిల్లలు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్లా, డీఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు, డిఐఓ డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, డెమోవిఅశోక్ రెడ్డిలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక వసతులను పునరుద్ధరించాలి

**నవతెలంగాణ-ఆత్మకూర్**



పాఠశాలలో మౌలిక వసతులను పునరుద్ధరించాలని అమ్మ ఆదర్శ కమిటీలకు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలానికి మంజూరు కాబడిన పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కమిటీలో గ్రామ వివో అధ్యక్షులు చైర్మన్‌గా, హెడ్మాస్టర్ కన్వీనర్‌గా ఉంటారని ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కుగాను మరుగుదొడ్ల నిర్మాణం, త్రాగునీటి సరఫరా మైనర్‌రిపేర్లు, ఎలక్ట్రికల్, మొదలైన పనులను సంబంధిత కమిటీ వివో అధ్య క్షురాలు ద్వారా 2024 జూన్ 10లోపుపూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. రూ.1లక్షలోపు పేమెంటు ఎంపీడీవో స్థాయిలో, ఆపైన జిల్లాస్థాయిలో మం జూరు చేయబడుతాయని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి రాజేందర్, ఎంఈవో రమాదేవిలు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, వివో కమిటీల ద్వారా నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపించాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన అవకాశం సద్వినియోగం పరుచుకొనుటకు కమిటీలు కషి చేయవ లసిందిగా కోరారు. ఈ సమావేశంలో ఎపిఓ చేతన్‌కుమార్‌రెడ్డి, భాను కుమార్,లత, ప్రధానోపాధ్యాయులు, వివోలు తదితరులు పాల్గొన్నారు.

## జీపీని సందర్శించిన డీఎల్‌పీఓ

**నవతెలంగాణ-దామెర**

మండలంలోని దమ్మన్నపేట గ్రామాన్ని డీఎల్‌పీఓ మహ మ్మద్ షర్ఫుద్దీన్ శనివారం సందర్శించారు. గ్రామ పరిసరాలను పరిశీలించారు. గ్రామంలోని నీటి సమస్యపై గ్రామ కార్యదర్శి ని అడిగి తెలుసుకున్నారు. ము ఖ్యంగా వేసవిలో గ్రామంలో నీటిఎద్దడి లేకుండా చూడాలని ఆయన కా ర్యదర్శికి సూచించారు. అనంతరం నీళ్ల ట్యాంక్ ని చేతిపంపులను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పద్మ, కారోబార్ రాజు పాల్గొన్నారు.

## మాదిగల భవనం ఏర్పాటుకై భూమి కేటాయించాలి

**నవతెలంగాణ-హనుమకొండ**

హనుమకొండ జిల్లా కేంద్రంలో మాదిగల భవనం ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్‌ఖన్నా విజ్ఞప్తి చేశారు. శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని హనుమకొండ బాలసముద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కలిసి రాజేష్ ఖన్నా వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయకుమార్, రాష్ట్ర నాయకులు మేడ స్వామి, సిలువేరు సుధాకర్ ,బచ్చు మొగిలి , జన్ను సంజీవ్, తీగల సుధన్ ,మంద రాయశేఖర్ ,గిన్నారపు అనిల్ కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అరూరి పరామర్శ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలం తుర్కల సోమారం గ్రామానికి చెందిన జేరిపోతుల చిలుకమ్మ శనివారం అనారోగ్యంతో మతి చెందగా వారి పార్థివ దేహానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.అనంతరం మతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు.ఆయన నాయకులు ఏకాంతం, కుడికాల శ్రీధర్,మాజీ సర్పంచ్ రాపాక రేణుక నాగయ్య,బోట్ల మధు, దబ్బెట యాలాద్రి, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## ప్రెస్‌క్లబ్‌లో మంచినీటి వసతి ఏర్పాటు

**నవతెలంగాణ-హనుమకొండ**

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో గౌరవ సభ్యులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఐరన్ ఎయిర్ కూలర్, చల్లని త్రాగునీటిని అందించటం కోసం వాటర్ రిఫ్రిజిరేటర్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గొకారపు శ్యాం. బొడిగె శ్రీను, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు శ్రీకాంత్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్రిక్త పరిస్థితులలో సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసం ?

### హైకోర్టు స్టేతో ఈనెల 23కు వాయిదా

**నవతెలంగాణ-గీసుకొండ**

గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసం ఏర్పాటు చేసి ది ఊకల్ కర్షక సేవ సహకార సంఘం లిమిటెడ్ చైర్మన్ కాంగ్రెస్ వశం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉత్సాహంతో పావులు కదపడం జరిగింది. దానికి అనుగుణంగా నాలుగు రోజుల నుంచి మొత్తం 13 మందిలో 9 మంది సొసైటీ డైరెక్టర్లతో క్యాంపు ఏర్పాటుచేసి శనివారం ఉదయం 11 గంటలకి సొసైటీ ప్రాంగణంలోకి సినీ ఫక్కీలో మాదిరిగా ప్రత్యేక వాహనంలో డైరెక్టర్లను తీసుకొని వచ్చి డిసివో సంజీవరెడ్డి సమక్షంలో అవిశ్వాసాన్ని 2/3 మెజార్టీతో చైర్మన్ గిరిని కాంగ్రెస్ వశం చేసుకున్నట్టుగానే ఊహాగానాలు గుంపుమంటున్నాయి. ప్రస్తుత చైర్మన్ హైకోర్టు ఆదేశాల మేరకు తీసుకువచ్చిన స్టే తో అవిశ్వాసం పలితం 23 వ తారీఖు నాడు వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుత చైర్మన్ మండల వీరస్వామి పై నాలుగు అరోపణలతో అవిశ్వాసానికి వెళ్ళినట్టుగా తెలుస్తుంది.

సొసైటీ ప్రాంగణంలోకి బీఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల ఆందోళనతో ఉద్రిక్తతకు దారి తీసింది.పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించి ప్రశాంత వాతావరనాన్ని నెలకొల్పారు.

# మహనీయుల జయంతులను జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**

ఏప్రిల్ మాసంలో వచ్చే మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం శనివారం హనుమకొండ రాంనగర్లోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం ను మహనీయుల మాసంగా కెవిపిఎస్ భావించి రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. హన్మకొండ జిల్లాలో కూడా ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటిస్తూ, ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించాం అన్నారు. ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతిని కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని మహనీయుల జయంతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల జయప్రదానికి ఏప్రిల్ 7 నుండి 14 వరకు జిల్లాలోని దళితుల స్థితిగతులపై అధ్యయనం చేసి, పోరాట కమిటీలను ఏర్పాటు చేయాలని, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లి ముఖ్యంగా దళితులకు రక్తదాన శిబిరాలు, పారిశుధ్య కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు మొదలగు వాటిని ఏర్పాటు చేసి, అవగాహన శిబిరాలు నిర్వహించి, వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని, రాబోవు కాలంలో దళిత హక్కులను పోరాటాల ద్వారా సాధించే విధంగా దళితులందరిని సమీకరించి ఉద్యమించాలన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు రిజర్వేషన్లు పొందకుండా అట్టడుగు స్థాయికి చేరుకుంటారు అని ఆర్థిక అసమానతలు పెరిగి, సామాజిక అంతరాలు పెరిగి దేశం విచ్ఛిన్నమైపోయే అవకాశాలు ఉన్నాయి అని, ముఖ్యంగా దళితులు తీవ్రంగా నష్టపోతారన్నారు. మహనీయుల జయంతులను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలోని ప్రతి గ్రామ న్ని సందర్శించి దళితులందరినీ చైతన్యవంతులను చేసి, రాజ్యాంగ రక్షణ కొరకు, దళిత హక్కుల సాధనకై, సమసమాజ స్థాపన కోసం, భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు దూడపాక రాజేందర్, అర్శం రామ్ కి, బాట్ల సారంగం, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుల పని వేళలు తగ్గించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీ.ఉప్పలయ్య



**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

వేసవికాలం మొదలై నెల 10 రోజులుగా వస్తుంది. రోజురోజుకీ ఎండల తీవ్రత దారుణంగా పెరుగుతుంది. ఇప్పటికీ వరంగల్ మహానగరంలో తీవ్ర ఎండలు తట్టుకోలేక, ఎదురుగా వచ్చే వాహనాలు కూడా గుర్తించలేని పరిస్థితిలో ఒకరు చనిపోగా, ఇద్దరు యాక్సిడెంట్ కి గురి కావడం జరిగింది. గత సంవత్సరం వరకు మార్చి చివరి నాటికి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఒక పూట పనులు చేపట్టడం జరిగినప్పటికీ ఈ 2024 లో మాత్రం ఏప్రిల్ నెల మొదటివారం పూర్తిగా వస్తున్నప్పటికీ, ఎండలు మండి పోతుంటే, చేసే మురికి పనుల తోటే ఒకపక్క కార్మికుల ఆరోగ్యం క్షణిస్తా ఉంటే, ఉదయం 10 గంటల వరకే, ఎండల తీవ్రత తట్టుకోలేక బజార్లోకి రావడానికి భయపడుతు న్నటువంటి సమయంలో కూడా పరిశుద్ధ కార్మికులకు ఒక పూట పని పెట్టడానికి మున్సిపల్ ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడం జరుగుతుందని, సిఐటి యు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య అన్నారు.

వెంటనే నగర కమిషనర్ సంబంధిత అధికారులు కార్మికులు కార్మిక సంఘాల విజ్ఞప్తుల మేరకు ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు పారిశుధ్య పనులు నిర్వహించడానికి, కార్మికుల ప్రాణాలు రక్షించడానికి, కషి చేయాలని వెంటనే ఒకపూట పని ప్రకటించాలని, లేనట్లయితే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాల్లోకి వెళ్లవలసి వస్తుందనిటీ. ఉప్పలయ్య ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం హనుమకొండలోని 5, 6 మున్సిపల్ డివిజన్లో కార్మికుల సమక్షంలోసీఐటీయూ ఆలిండియా వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే 34 వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకి పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జవాన్లు డెంగ్యూ దామోదర్,రాధిక, సమ్మక్క, నిర్మల, రాధా, కార్మికులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**నవతెలంగాణ-ఆత్మకూర్**

ఆత్మకూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్కన శనివారం చలివేంద్రాన్ని ఈ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎండలు మండుతున్న తరుణంలో ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. చలివేంద్రాల ఏర్పాటును సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు ప్రజలు తీవ్ర ఎండల దష్ట్యా అప్రమత్తంగా ఉండాలని. ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటుకు దాతలు కషి చేయాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ చేతన్ కుమార్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజేందర్ కేజీబీవీ ప్రత్యేక అధికారి వాసవి, పి ఆర్ ఏ ఈ లతా, గ్రామ కార్యదర్శి మేడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**నవతెలంగాణ-శాయంపేట**

మండలంలోని జోగంపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమానికి మెపా అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కోశాధికారి పెండెం మధుసూదన్, కౌటం రమేష్, కొత్తగట్టు కష్ణస్వామి, తాళ్ళ రవి, మారబోయిన సాంబయ్య, కౌటం లక్ష్మీనారాయణ,పల్లె బోయిన భాస్కర్,లక్కం అశోక్, బాబు, కౌటం రాజేందర్, ప్రభాకర్, పల్లబోయిన రఘు, మారబోయిన బిక్షపతి, లక్ష్మీపతి, అశోక్ , బుస శ్రీనివాస్ , బుస వెంకటేష్ ,మారబోయిన ప్రభాకర్, భాస్కర్ , ఏదుల రాంబాబు, మనోహర్, ఆగయ్య కౌటం రవి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

హనుమకొండ పెద్దమ్మ గడ్డ ఎస్సారెస్పీ కెనాల్ కట్ట పైన ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించింది. మృతుని శరీరం పైన పోలో పేరు గల సిమెంటు రంగు టీ షర్టు, బ్లూ కలర్ డ్రాయర్, బ్లూ కలర్ లోయర్ పాయింట్ ధరించి ఉన్నాడు. తల జుట్టు పొడవుగా ఉండి గడ్డం మీసాలు లేవు చామన ఛాయ రంగులో కలడు, ఐదున్నర అడుగులు ఉంటాడు. వివరాలు తెలిసినవారు హన్మకొండ ఇన్స్పెక్టర్ సెల్ నెం.8712685113, పోలీస్ స్టేషన్ హన్మకొండ 8712685002 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## ఘనంగా కామ్రేడ్ రణదీవే వర్ధంతి



**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**

ఏప్రిల్ 6న శనివారం సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బీటీ రణదీవే 34వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ రాంనగర్‌లోని జిల్లా సిపిఎం కార్యాలయంలో బీటీఆర్ చిత్రపటానికి పూలమాలలువేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ. అనేక కార్మిక యూనియన్లు స్థాపించి కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, కార్మికులకు ఇఎస్ఐ, పీఎఫ్, కనీస వేతనాల సాధన కొరకు అనేక ఉద్యమాలు పోరాటం నిర్వహించిన కామ్రేడ్ బీటి రణదీవే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారం పెల్లి వాసుదేవ రెడ్డి, ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, జి. రాములు, వంకుడోతూ వీరన్న, ది.తిరుపతి, నాయకులు అశోక్, సూచందర్, పద్మ, రజిత పాల్గొన్నారు.

## సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-శాయంపేట**

మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన సఖి వన్ స్టాప్ కేంద్రం సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాల ని కేస్ వర్కర్ లు వినీల, హరిత లు తె లిపారు. మండలంలోని నరసింహుల పల్లి, నేరేడుపల్లె గ్రామాలలో శనివారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సఖీ వన్ స్టాప్ కేంద్రంపై మహిళలకు వారు అవగాహన కల్పించారు. సమస్యలు ఉన్న మహిళలు, బాలికలు సఖి కేంద్రం సేవలను వినియోగించుకోవాలని, టోల్‌ఫ్రీ నెంబర్ 181కు, ఫోన్ నెంబర్ 0870-2452112 సమాచారం అందించాలని తెలిపారు.

## పార్టీలు మార్చే వారికే ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్

**నవతెలంగాణ-శాయంపేట**

పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి క్రమశిక్షణతో పనిచేస్తూ ఉన్నతమైన పదవిని సైతం పక్కన పెట్టి ప్రజలకు సేవ చేయాలనే అంకితభావంతో పనిచేస్తున్న దొమ్మాటి సాంబయ్యకు కాకుండా, రాజకీయ భవిష్యత్తు కోసం రోజుకో పార్టీ మార్చే నాయకులకు కాంగ్రెస్ టికెట్ కేటాయించి ప్రాధాన్యతనిస్తుందని దళిత సంఘం నాయకులు అరికిళ్ళ దేవయ్య మారపల్లి క్రాంతి కుమార్, సుధాకర్‌లు మండిపడ్డారు.

## వృద్ధుడి అదృశ్యం

**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**

రిటైర్డ్ ఉద్యోగి చుక్కల గంగాధర్ అదృశ్యమైనట్లు ఎస్ఐ డి.సాంబయ్య తెలిపారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన గంగాధర్ (76) మార్చి 31న ఉదయం 9.30 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఆయన కుమారుడు మహిదర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి



**నవతెలంగాణ-వేలేరు**

రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ధర్మసాగర్ సీఐ మహేందర్ అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా సీఆర్‌పీఎఫ్ కేంద్ర బలగాలతో ధర్మసాగర్ సి ఐ మహేందర్, వేలేరు ఎస్సై హరితల ఆధ్వర్యంలో వేలేరు, పీచర గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు లు మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని, ఎవరైనా చట్టవ్యతిరేక పనులకు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కటిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికలలో ప్రతిఒక్కరు చట్టరీత్యా నడుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

## 108 వాహనాల ఆకస్మిక తనిఖీ

**నవతెలంగాణ-సుబేదారి**

108 వాహనాల ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు ఉమ్మడి వరంగల్ ప్రోగ్రాం మేనేజర్ పాటి శివ కుమార్ తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్ ఆవరణలో 108, 102, నియోనేటల్, అంబులెన్స్‌లను శివకుమార్, ఈఎం ఈ లక్ష్మణ్ ఆకస్మికంగా అంబులెన్స్‌లను తనిఖీ చేశారు. రికార్డ్స్, అంబులెన్స్ లోని వైద్య పరికరాలు పరిశీలించారు. అంబులెన్స్‌లు వేసవి కాలంలో ఎలా ఉండాలో సలహాలు, సూచనలు, జాగ్రత్తలు సిబ్బందికి వివరించారు. ప్రజలు వేసవిలో వడదెబ్బలు, వాంతులు, విరోచనాలు, జ్వరం, పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎలాంటి అనారోగ్యం ఉన్నా108కు సమాచారం అందించి ఉచిత సేవ సదుపాయాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో108 , 102, నియోనాటల్ అంబులెన్స్ సిబ్బంది వేణు, బిక్షపతి, జగదీష్ , చెంద్రన్న యాదన్న, లవన్, రామ్ చందర్ ,మమత, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# రైతన్నలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

**మద్దతు ధరతో పాటు రూ .500 బోనస్ ఇవ్వాలి**

**రైతు నిరసన దీక్షలో ఎమ్మెల్యే పల్లా**

**జనగామ :** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నమ్మ పలికి అధికారంలోకి వచ్చిన రైతన్నలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు జనగామ జిల్లా కేంద్రంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం నీరు అందించకపోవడంతో ఎండిపోగా మిగిలిన ధాన్యానికి మద్దతు ధర కల్పించడంతోపాటు రూ. 500 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు.వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలి అన్నారు. రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.కౌలు రైతులకు హామీ ఇచ్చిన విధంగా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోయాయి అన్నారు. ఎండిపోయిన పంటలకు పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచిన హామీలు పూర్తి చేయని కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

**కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి**

రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ప్రజల్లో ముద్ర పడిపోయిందని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. రైతు నిరసన దీక్షా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో జనగామ ప్రాంతమంతా సస్య శ్యామలంగా ఉందన్నారు. రైతులకు ప్రజలకు సాగునీరు తాగునీరు కొదవ లేకుండా అందించామన్నారు. టిఆర్ఎస్ పాలనలో జనగామ ప్రాంతంలోని కరువు కాటకాలను తరిమి వేశామన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు అవకాశం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే రైతులకు కాలువల ద్వారా నీరు అందించడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పి జమున, మాజీ చైర్ పర్సన్ కౌన్సిలర్ ప్రేమలతా రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బి సిద్ధి లింగం, టిఆర్ఎస్ నాయకులు గజ్జల నర్సిరెడ్డి, నీలా యాదగిరి పాల్గొన్నారు.

# 'కడియం'ను రాజకీయ బొంద పెట్టడం ఖాయం

**సిగ్గూ శరముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్ !**

**కడియంతో పోల్చితే ఊసరవెల్లి కూడా సిగ్గుపడ్తది**

**ఆయన నియోజకవర్గానికి చేసింది శూన్యం**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్**



స్టేషన్ ఘనపూర్ గడ్డకు ఓచరిత్ర ఉందని, తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడి, ఎదిరించే చరిత్ర, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను త్యాగం చేసిన చరితగలదని, ఇన్ని పార్టీలు మారిన కడియంను ఊసరవెల్లిని పోల్చితే సిగ్గుపడుతుందని, ఊసరవెల్లికి కూడా క్షమాపణ చెప్పాల్సి వస్తుందని, నియోజకవర్గ ప్రజల ఆత్మభిమానాన్ని దెబ్బకొట్టాడని అందుకే... బెదిరించే మాటలు అహంకారం మాటలు, పదేపదే నీతి,నిజాయితీ గలవాడినని, నియోజక వర్గ ప్రజలు ప్రజలు ఓట్లేశారు కదా.... సిగ్గు, శరముంటే కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలని నియోజక వర్గ ఇంచార్జీ, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నియోజక వర్గ కేంద్రంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన జరిగిన రైతు దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్లా మాట్లాడుతూ తాలు రకం ధాన్యం పోయిందని మిగిలింది మేలు రకం ధాన్యమని, నాటి స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యమ నాయకులు స్థిరంగా ఉన్నారని అన్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు రాకపోతే కొట్లాడి, ప్రస్తుతం పంటలు ఎండిపోతున్నాయని అడగాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదని, తన బిడ్డకు టికెట్టు తేవాలనే తప్ప, ప్రస్తుతం సాగునీరు అందకున్నా పట్టించుకోవడం లేదన్నారు. పెద్దసార్ కేసీఆర్ పంపించారని 2లక్షల మంది ఓట్లేసి గెలిపిస్తే, ఈ ప్రజల్ని మోసంచేసి అమ్ముడుపోయాడని ఆరోపించారు. గతం కంటే ఈసారి ధాన్యం దిగుబడి తగ్గిందని, రైతులకు డిసెంబర్ 9న రూ. 2లక్షల రుణమాఫీ, వరికి రూ. 500బోనస్, 24గంటల కరెంటు, సాగునీరు ఇస్తున్నారాని అడగాల్సిన ఎమ్మెల్యే, ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే..పైసల కోసం, పదవి కోసం...కాంగ్రెస్ కు అమ్ముడుపోతే ఇప్పుడు టిఆర్ఎస్ పార్టీ అడుగుతున్నదన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఇలా కావడానికి పల్లానే కారకుడని, చీడపురుగని మాట్లాడిన కడియం శ్రీహరి... తాను పోటీ చేసిన జనగామలో, ఈ ప్రాంత వాసిగా స్టేషన్ ఘనపూర్ రెండు నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ గెలిచిందని నేనే చీడపురుగునైతే ఆ మాత్రం ఓట్లు ప్రజలు వేసే వారి కాదు కదా... తనను బ్రతిమిలాడితే గదా.. గులాబీ జెండా అవకాశం ఇచ్చిందని, కడియం గెలుపు కోసం కేసీఆర్ సభ సైతం తాను సగం ఖర్చు భరించి, నీ గెలుపు కోసం శ్రమించింది వాస్తవం కాదాని ప్రశ్నించారు. ఎంపీ టికెట్ కావాలని కేసీఆర్ ను బెదిరించిన సందర్భంలో ఇవ్వకపోతే వెళ్లిపోతాని సిగ్నల్ ఇస్తేనే, నీ కూతురుకు సీటు వచ్చిందని, నువ్వే ఇన్చార్జిగా వచ్చి సాయం చేయాలని మాట్లాడి, రాకపోతే నేను పోటీ చేయనని మాట్లాడింది నువ్వు కాదా.. ఆనాడు చీడపురుగులు ఎలా కాలేదని అన్నారు. నిజాయితని పదేపదే చెప్పినా, అతనే ముందు పుట్టి నిజాయితీ తర్వాత పుట్టిందన్నట్లుగా మాట్లాడుతున్న కడియం, ప్రతీసారి ప్రజలు మోసపోరని ఈసారి కడియం కు అంతం తప్పదని అన్నారు.

ఇక్కడ పుట్టకున్న నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తే ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా, మంత్రిగా ఒక్క డిగ్రీ కళాశాల తెచ్చావా, మునిసిపాలిటీ, 100 పడకల ఆసుపత్రి జీవో వచ్చినప్పటికీ అడ్డుపడింది నువ్వు కాదా...ని ప్రశ్నించారు. కడియం అధికారంలో మోజులో పదవులు అను భవించి, నియోజక వర్గానికి చేసింది..మాత్రం శూన్యమని, మోసం చేయడానికి కూడా ఈ గడ్డనే ఉప యోగించు కున్నారనీ మండిపడ్డారు. ఎవ్వరూ భయ పడాల్సిన పనిలేదనీ, ఎమ్మెల్యేగా కడియం ఉన్నాడనీ, కేసులు, కబ్జాలు, రౌడీ షీటర్ కేసులు, దందాలు కపి ప్పుచ్చుకుని ఆయన వెంట ఉంటే పోతాయని కడియం వెంట వెళ్తున్న వారికి, తప్పక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఏలాంటి అరమరికలు లేకుండా అండగా ఉంటాననీ, కడియం శ్రీహరిని రాజకీయబొంద పెట్టడం ఖాయమని, ఏ కష్టమొచ్చినా... మీకు అందు బాటులో ఉండి, ఏలాంటి కేసులకైనా వెనకాడకుండా పోరాడతానని అధైర్య పడొద్దని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎడవెళ్లి కక్రిష్ణారెడ్డి, మెట్టు శ్రీనివాస్, జెడ్పీ చైర్మన్ డా. సుధీర్, రాకేష్ రెడ్డి, ఆకుల కుమార్, అక్కన పల్లి బాలరాజు, సేవెల్లి సంపత్, ఎంపిపి చిట్ల జయశ్రీ, జెడ్పీటీసీ సరిత, చల్లా చందర్ రెడ్డి, కో ఆప్షన్ మైబు పాషా, పొన్నం రంజిత్, ఉడుగుల భాగ్య రాజన్ బాబు, సాయి రెడ్డి, పెంతల రాజ్ కుమార్, పావని, ప్రసాద్, హరిక్రిష్ణ, గొడుగు సంజీవ, అన్నెపు ఐలయ్య, మహేష్, ఇమ్మడిశెట్టి రఘు, సురేష్ పాల్గొన్నారు.



## తులసి కృష్ణవేణి సేవలు మరువలేనివి

**కుటుంబానికి టీఎస్ యూటీఎఫ్ ఆర్థిక చేయూత..**

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

మంచి ఉపాధ్యాయురాలిగా, సామాజిక కార్యక్రమాలలో చురుకుగా వుండే తులసి కృష్ణవేణి అకాల మరణం విచారకరమని డీఈఓ రాము అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బచ్చన్నపేట్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తులసి కృష్ణవేణి సంస్మరణ సభ కనకయ్య అధ్యక్షతన జరిగింది ,ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి రాము మాట్లాడుతూ ,మంచి ఉపాధ్యాయులను ఎప్పుడు గుర్తుంచుకుంటారని, విద్యార్థుల శ్రేయస్సు కొరకు పనిచేస్తూ ,చెరగని ముద్ర వేశారని కుటుంబ సహాయార్థం యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూ.6లక్షలఉ అందజేయడం అభినందనీయమన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యలేకాకుండా సామాజిక స్పృహ కలిగిన సంఘంగా అనుకోని స్థితిలో మరణించిన ఉపాధ్యాయుల కుటుంబానికి రాష్ట్ర స్థాయిలో కుటుంబ సంక్షేమ పథకం పని చేస్తున్నదని ,ఇప్పటి వరకు రాష్ట్రంలో 18 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు ఒక కోటి 8 లక్షల రూపాయలను సహాయంగా అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు ,కోశాధికారి సుధాకర్ ,జిల్లా కార్యదర్శులు కష్ణ ,మండలం నోడల్ అధికారి మూర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కష్ణ మోహన్ ,బాధ్యులు శ్రీధర్ ,లలిత ,నీలకంతం , పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్ ,లక్ష్మి పావని ,అశోక్ ,లతో పాటు వారి భర్త జయకుమార్ ,పిల్లలు అమత ,విశాల్ తో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రణదివే స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపడతాం

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు**

**నవతెలంగాణ జనగామ**

కార్మికోద్యమ ధ్రువతార బిటి రణదివె స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు.కార్మికోద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బి టి రణదీవే 34వ వర్ధంతి కార్యక్రమం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ బీటీ రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి సిఐటియు జిల్లా పట్టణ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన బిటి రణదీవే 34 వ వర్ధంతి సభ కార్యక్రమానికి సుంచు విజేందర్ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు మాట్లాడుతూ నాటి బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే చారిత్రాత్మక కార్మిక ఉద్యమాలు నిర్వహించి కార్మికుల హక్కులను చట్టాలను సాధించిన మహనీయుడు బిటి రణదీవే అని అన్నారు . స్వాతంత్ర అనంతరం దేశంలో కార్మికుల హక్కుల కోసం పోరాడే ట్రేడ్ యూనియన్ ఉండాలని సిఐటియు వ్యవస్థాపకుల్లో కీలక పాత్ర పోషించి తను మరణించేంతవరకు కార్మికుల కోసం అనేక కార్మిక ఉద్యమాలు నిర్మించి వారికి అండగా నిలిచిన కార్మిక బంధువు కామ్రేడ్ రణదీవే అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా కార్మికులను సంఘటితం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ సాంబరాజు యాదగిరి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, సిఐటియు జిల్లా నాయకులు జోగు ప్రకాష్, అన్నే బోయిన రాజు, బైరపాక శ్రీనివాస్ , సిఐటియు పట్టణ నాయకులు కళ్యాణం లింగం, గంగరబోయిన మల్లేష్ రాజ్, గాడి శివ, చిర శ్రీనివాస్ పాల్గొన్నారు.

**పాలకుర్తి రూరల్ :**

కార్మిక వర్గానికి చట్టాలు-హక్కులు సాధించిన మహనీయుడు బి టి రణదీవే అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీటీ రణదేవ్ గారి 34 వర్ధంతిని పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ భారతదేశ కార్మిక ఉద్యమంలో బీటీ రణదేవ్ కీలక పాత్ర పోషించారని అన్నారు. భారతదేశ కార్మిక వర్గానికి చట్టాలు హక్కులు సాధించిన మహనీయుడు అని కొనియాడారు. భారత పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి చేస్తుందని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గ విముక్తి కోసం కార్మికులు సంఘటితంగా పోరాడాలని తెలిపారు. కార్యక్రమంలో అంబటి సోమయ్య, ఎండి మైబు, షేర్ సమ్మయ్య,బోడ యాకన్న, గాదెపాక రాములు, చిక్కుడు పరమేష్, ఎండి గుంశ, ఎండి అబ్బాస్, ఈరెంటి నాగన్న, శేరు ఆంజనేయులు, సోమయ్య పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

**జిల్లా తాగునీటి ప్రత్యేక అధికారి బి.గోపి**

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**



వేసవి దష్ట్యా జిల్లా ప్రజలందరికీ ప్రణాళికాబద్ధంగా తాగునీటిని అందించాలని, తాగునీటి ఎద్దటి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా తాగునీటి ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి.గోపి అన్నారు. శనివారం నాడు కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో తాగునీటి ఎద్దడి నివారణపై అయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా తాగునీటి ప్రత్యేక అధికారి బి. గోపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ తాగునీటి సమస్యపై అత్యంత ప్రాధాన్యత వహిస్తోందన్నారు. జిల్లాలో వేసవి కాలం దష్ట్యా ప్రజలకు తాగునీరు అందించడంలో క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ స్థానిక నీటి వనరుల ద్వారా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వివరించారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో వర్షాపాతం తక్కువగా నమోదైందన్నారు. భూగర్భ జలాల నీటి మట్టం 13.42 (2015-16) నుంచి ప్రస్తుతానికి 6.22 మీటర్లకు పడిపోయిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ తాగునీటి సరఫరాను ప్రణాళికాబద్ధంగా అందించాలని సూచించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేసుకొని తాగునీటి సమస్యలను గుర్తించి వెంటనే తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్, తదితర తాగునీటి వనరులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కడైనా తాగునీరుకు సంబంధించి ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, దాని ప్రకారం ప్రతి వారానికోసారి ఎంపిడిఓలు రెండు గ్రామ పంచాయతీలను, అలాగే ఎంపీవోలు రెండు గ్రామాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. అలాగే మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో సమీక్షలు నిర్వహించాలన్నారు. ఎస్డిఎఫ్ కు సంబంధించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్లు త్వరితగతిన మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జెడ్పీ సీఈఓ, ఇంచార్జి డిపివో అనిల్ కుమార్, డీఏఓ వినోద్ కుమార్, డీఈఓ రాము, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ ఏఈలు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి : సీపీఐ(ఎం)

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి గత సంవత్సర కాలం నుండి ఆర్టిసి బస్సు రాక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం బచ్చన్నపేట మండల ఇంచార్జి సుంచు విజేందర్ అన్నారు. శనివారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో జనగామ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ గారికి లింగంపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ సిపిఎం బందం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ గతంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు లింగంపల్లి మీదుగా హైదరాబాద్ కు చేర్యాలకు వెళ్లేదని అట్టి బస్సు ప్రస్తుతం రావడం లేదన్నారు. జిల్లా కేంద్రానికి మండల కేంద్రానికి వెళ్లాలంటే చేర్యాల మీదుగా జనగాం జిల్లా కేంద్రానికి రావాల్సి వస్తుందన్నారు. మండల కేంద్రానికి రావాలన్నా చేర్యాలకు వెళ్లి బచ్చన్నపేటకు రావాల్సి వస్తుందన్నారు. ఏదైనా అత్యవసరం ఉంటే ప్రైవేట్ వాహనాల్లో వెళ్లాలంటే వందలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ వాహనాలలో వెళ్తితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉదయం నుండి రాత్రి వరకు స్కూల్ పిల్లల కోసం ఒక్క ట్రిప్పు మాత్రమే నడుస్తుందని స్కూల్ పిల్లలు కాలేజీ పిల్లలు కూడా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఇప్పటికైనా లింగంపల్లి నుండి బచ్చన్నపేట మీదుగా జనగామ జిల్లా కేంద్రానికి ఒక రోజుకు రెండు ట్రిప్పులు నడిచే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వెంకటవ్వ అన్ని బోయిన రాజు తాడెం రాములు పొన్నాల రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

**నవతెలంగాణ-లింగాలఘనపురం**


ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ రాజు హెచ్చరించారు. శనివారం మండలంలోని నెల్లుట్ల గ్రామ శివారున గల నెల్లుట్ల వాగులో నుండి ప్రభుత్వము నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా రవాణా చేస్తుండగా అట్టి ట్రాలీఆటోలను వాహనాలను పట్టుకొని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జయపాల్‌రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యేల పరామర్శ

**నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్**

చిల్పూర్ మండలం వెంకటాద్రి పేట గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాదె జయపాల్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా, శనివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వేర్వేరుగా పరామర్శించారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార కార్యక్రమాలతో ఓటర్లను చైతన్యం చేయాలి



**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

భారత ఎన్నికల సంఘం చేపడుతున్న స్వీప్ ప్రచార కార్యక్రమాలు ఓటర్లను చైతన్య వంతులను చేస్తూ అవగాహన పెంపొందించేలా విభిన్న రీతులలో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం నిబంధనలను పురస్కరించుకొని చేపడుతున్న స్వీప్ ప్రచార కార్యక్రమాల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు విశిష్టతను తెలియ పరుస్తూ ఓటర్లను చైతన్య వంతులను చేయడంలో, అవగాహనపరిచేందుకు చేపడుతున్న స్వీప్ కార్యక్రమాలు ఓటరు తన ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకునేలా బాధ్యతను గుర్తుకు తెచ్చేలా విస్తతంగా ప్రచారం చేపట్టాలన్నారు. కళాశాలలలో ఆసక్తి కలిగిన విద్యార్థులను బ్రాండ్ అంబాసిడర్లుగా గుర్తిస్తూ ఫైవ్ కె రన్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదన్నారు. అదేవిధంగా గ్రామస్థాయిలో మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఇంటింటికి ప్రచారం నిర్వహించాలన్నారు. మహిళల్లో ఐక్యత నెలకొల్పే దిశగా రంగోలి కార్యక్రమాలు చేపట్టాలని, ఓటు ఆవశ్యకతను తెలియజేసేలా పోటీ తత్వం నెలకొల్పి విభిన్న కార్యక్రమాలతో ప్రచారం చేపట్టాలన్నారు. ఫ్లెక్సీలతోనూ ఫ్ల కార్డులతోను నినాదాలు చేయిస్తూ ఎన్జీవోస్ టీఎన్జీవోస్ ఉద్యోగస్తులతో బైక్ ర్యాలీలు నిర్వహించాలన్నారు. గ్రామ సమైక్యలతో గ్రామాలలోనూ, మెప్మా మహిళలతో వాడలలోనూ మండల కేంద్రాలలోనూ సభలు నిర్వహించు కునేందుకు స్టేజి, మైకు ఏర్పాట్లకు మొబైల్ వ్యాను ద్వారా ప్రత్యేక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యువ ఓటర్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉన్నందున ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు మహిళా ఓటర్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటు శాతం తక్కువగా పోలైన ప్రాంతాలను గుర్తించి ఓటు శాతం పెరిగేలా సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఆదిశగా అధికారులు కషి చేయాలన్నారు. ప్రతి స్వీప్ కార్యక్రమంలోనూ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మే, 13 వ తేదీని ప్రదర్శింప చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమాజంలోని అన్ని రంగాలలో అభివద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రతిభావంతులను గుర్తించి ఓటరు చైతన్య కార్యక్రమాలలో పాల్గొనేలా కషి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్ కుమార్ జనగామ గన్ పూర్ స్టేషన్ ఆర్డీవోలు కొమరయ్య వెంకన్న స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వాసవీ కబ్ల్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

జై శ్రీ వాసవిమాత వాసవి క్లబ్ ఆఫ్ లింగాల ఘనపురం మండల ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ వితరణ కార్యక్రమం ..స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్స్ జనగామ నందు మజ్జిగ పంపిణీ చేశారు.కార్యక్రమము ప్రతి రోజు 12 గంటలకు ఈ వేసవి కాలం మొత్తం నిర్వహిస్తామని తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ చార్టడ్ ప్రెసిడెంట్ గట్టు వెంకన్న , రీజియన్ చైర్మన్ గంగిశెట్టి ప్రమోద్, క్లబ్ మండల ప్రెసిడెంట్ దారం అశోక్, సెక్రటరీ మెతుకు అనంత రాములు, ట్రెజరర్ బెల్డి శ్రీధర్ క్లబ్ సభ్యులు గొడిశాల శివరామ క్రిష్ణ ,ఫారమశిస్ట్ ఉప్పల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొనే సభకు హాజరయ్యేందుకు జనగామ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తుక్కుగూడ జన జాతర సభకు శనివారం తరలి వెళ్లారు. ఈ సభా వేదిక పై నుండే పార్టీ మేనిఫెస్టోను తెలుగులో విడుదల చేయనున్నారు. అంతేకాకుండా తెలంగాణకు ప్రత్యేకమైన హామీలను కూడా ప్రకటించనున్నారు పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి దాదాపు 600లకు పైగా వాహనాలను ఈ సభ కోసం వెళ్లే శ్రేణుల కోసం ఏర్పాటు చేశారు. సభకు వెళ్లే వాహనాలను కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యమవుతుందన్నారు. కెసిఆర్ దొంగ దీక్షలు చేస్తూ ముసలి కన్నీరు కారుస్తూ నటిస్తున్నారని ఆరోపించారు. జనగామలోనే తన ఇంటి దగ్గర్లోనే పల్లా రాజేశ్వరి రెడ్డి ఇంటిని అద్దెకు తీసుకొని తనతోపాటు తన అనుచరుల ఫోన్లో కూడా ట్యాపింగ్ చేయించినట్లు ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని, వరంగల్ లో కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు అందరం కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సర్వల నరసింగరావు, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర కష్ణస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, మున్సిపల్ ఫోర్ లీడర్ వంగాల కళ్యాణి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్ధిరాములు, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కొడకండ్ల :** తుక్కుగూడ ల జరిగే జన జాతర బహిరంగ సభకు మండల ఇన్చర్జి కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ తో పాటు కాంగ్రెస్ శ్రేణులు జండా బస్సును ప్రారంభించారు.

**లింగాలఘనపురం :** హైదరాబాద్ తుక్కుగూడ లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జన జాతర బహిరంగ సభ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం అన్ని గ్రామాల్లో నుంచి పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నెల్లుట్ల గ్రామంలో ఆర్టీసీ కాలనీ హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి నెల్లుట్ల బైపాస్ నుండి వాహనాలు బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దిలీప్ రెడ్డి జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి రాష్ట్ర సాంస్కృతిక కళాకారుడు బోయిన శ్రీనివాస్ మండల ఇన్చార్జి సదానందం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్ మండల ఓబీసీ అధ్యక్షులు రమేష్ నాయకులు ఉపేందర్ భాస్కర్ అశోక్ సంపత్ అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**బచ్చన్నపేట :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తుక్కుగుడా లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం అధ్వర్యంలో నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు జనగామ డిసిసి అధ్యక్షులు , కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు బచ్చన్నపేటకు చేరుకున్నారు. అనంతరం తుక్కుగూడకు భారీ వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.

## మురళి పై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు : ఎస్సై జగదీష్

**నవతెలంగాణ-తొర్రూరు**



ప్రభుత్వం ఎన్ని కఠిన చట్టాలు అందుబాటులోకి తెచ్చిన మహిళలపై వేధింపులు మాత్రం ఆగడం లేదు అన్ని రంగాల్లో ధీటుగా రాణిస్తున్న మహిళలకు తోటి ఉద్యోగుల నుంచే లైంగిక వేధింపులు అధికమవుతున్నాయి. తోటి ఉద్యోగి వేధింపులు భరించలేక, కులం పేరుతో దూషిస్తున్నారని సదరు మహిళ పోలీస్ స్టేషన్ను ఆశ్రయించింది. ఇలాంటి సంఘటనే తొర్రూరు పిఎసిఎస్ కార్యాలయంలో చోటుచేసుకుంది. ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక పిఎసిఎస్ లో క్యాషియర్, కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న మహిళా ఉద్యోగిని అదే కార్యాలయంలో సీఈవోగా పనిచేస్తున్న వెలుగు మురళి లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని, కులం పేరుతో దూషిస్తున్నాడని, తోటి ఉద్యోగులందరికీ 4వేల రూపాయల జీతం పెంచి తనకు మాత్రం 2 వేల మాత్రమే పెంచాడని ఫిర్యాదు చేసిందని ఎస్ఐ తెలిపారు. వేధి వేధింపులకు పాల్పడిన వెలుగు మురళి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

## తూము మల్లయ్య కుటుంబానికి పరామర్శ

### సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

**నవతెలంగాణ -మరిపెడ**



మండలంలోని చిల్లంచర్ల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ మాజీ ఆర్గనైజర్, సిఐటియు ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు తూము మల్లయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మతి చెందిన విషయం తెలిసిందే, ఆయన కుటుంబాన్ని శనివారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య, మండల కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. కుటుంబాన్ని ఓదార్చి సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, నాయకులు బాణాల రాజన్న, కందాల రమేష్, గ్రామ కమిటీ నాయకులు చేనబోయిన వెంకన్న , తూము మీనమ్మ, కుమారులు విజయ్, పథ్వి చంద్రన్, బంధువులు వెంకట రాములు, వెంకయ్య, తోట వెంకట రాములు, తోటఎల్లయ్య తదితరులు ఉన్నారు.



## పరిపాలనపై అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి

### రైతు దీక్ష సభలోమాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్

**నవతెలంగాణ -మరిపెడ**

తెలంగాణలో కరువు వచ్చిందంటే కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువనిమాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని స్థానిక నవీన్ గోడంలో బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రైతు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాద్ జిల్లాలో మున్నేరు, ఆకేరు, పాలేరు, వాగులలో నేడు చుక్క నీరు లేకుండా ఉన్నదంటే దీనికి కాంగ్రెస్ పార్టీ కారణమన్నారు.ప్రాజెక్టులో నీళ్లు ఉండి కూడా మీరు రైతులకు నీళ్లు ఇవ్వలే. పోనీ నీళ్లు లేవు లేకపోతే డిసెంబర్ లో కదా మీరు అధికారంలో వచ్చింద న్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం అమలు చేయకుండా, కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ధనాన్ని దోచుకొని దాచుకుంటున్నారని విమర్శించారు. రైతుల పొలాలు ఎండిపోయి నష్టపరిహారం అందుకు కౌలు రైతులు ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వం పట్టించుకోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రికెట్స్ మ్యాచ్ చూసుకుంటూ ఉన్నారని, రైతుల పట్ల ఏమాత్రం కనికరం లేదనీ ఆయన ఆరోపించారు. తెలంగాణలో సాగునీరు తాగునీరు ఇబ్బందులకు గురవుతున్న మంత్రులు ఎమ్మెల్యేలు పట్టింపు లేదని విమర్శించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మాలోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కషి చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జడ్పిటిసి తేజావత్ శారద రవీందర్ నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోత్ సింధూర రవి నాయక్, వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

**ఆర్ రంగారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు..!**

మండలంలోని తానంచర్ల గ్రామ నివాసి హైదరాబాదు పారిశ్రామిక వేత్త రామ సహాయం రంగారెడ్డి ఇటీవల కాలంలో అకాల మరణం చెందారు ఆయన మతితో బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం రైతుదీక్ష శిబిరం లో రంగారెడ్డి మతికి మౌనం పాటిస్తూ సంతాపాన్ని ప్రకటించారు. వారి కుటుంబానికి ఆ గ్రామానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు.




## మహిళల భద్రత కోసమే షీ టీమ్స్

**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

మహబూబాబాద్ ఎస్పీ శ్రీ సుదీర్ రామనాథ్ కేకన్ ఐ.పి.యస్ ఆదేశానుసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో,సెయింట్ జాన్స్ హైస్కూల్ షీ టీం అవగాహన సదస్సుఎ హెచ్ టి యు యూనిట్ తో కలిసి సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమం నందు షీ టీం యస్. ఐ సునంద అవగాహన కార్యక్రమంలో షీ టీం గురించి వివరిస్తూ మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించాలనే దక్పథంతో 2014 అక్టోబర్ 24న ఏ డి జి పి స్వాతి లక్రా మహిళా భద్రతా విభాగానికి ఇంచార్జిగా మన రాష్ట్రంలో షీటీమ్‌లను స్థాపించారు. కొత్త జిల్లాల విభజన తర్వాత 2016 డిసెంబర్ 22న మహబూబాబాద్‌లో షీటీం ప్రారంభమైంది .అని వివరిస్తూ దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్ 100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలన్నారు. ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలపడం జరిగినది. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలన్నారు. ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ కిరణ్ కుమార్ రెడ్డి , అధ్యాపక సిబ్బంది, ఆనందం షీ టీం సిబ్బంది అరుణ ,పార్వతి,రమేష్ , ఉమెన్ పీ.సీ ఊర్మిళ పాల్గొన్నారు.

## కానూరి వర్ధంతి సభను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-బయ్యారం**



అరుణోదయ సాంస్కతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కానూరి వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి సభ ఏప్రిల్ 10 వ తేదీన బయ్యారంలో జరుగుతుందని, ఆ సభను విజయవంతం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని సుద్దరేవులో కానూరి వర్ధంతి సభ పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోట్ల రామనర్సయ్య సాన్నిహిత్యంతో నక్సల్బరీ ఉద్యమానికి అండగా నిలబడ్డాడని, ఖమ్మంలో జరిగిన మొదటి విరసం మహాసభకు కానూరి హాజరయ్యారని అన్నారు. విరసం సభ్యుడిగా వుంటూ అనేక మహాసభల్లో పాల్గొని ప్రగతి భాగోతం తదితర కళారూపాలను నేర్పించి ప్రదర్శించాడని, కుట్ర భాగోతం రాశాడని, ఆ క్రమంలోనే 1974 లో ఉస్మానియా యూనివర్శిటీలో పి.డి.యస్.యు. విద్యార్థులతో పరిచయం ఏర్పడి ముఖ్యంగా ఉస్మానియా విద్యార్థి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ సహాయంతో అరుణోదయ సాంస్కతిక సమాఖ్యను నెలకొల్పారన్నారు. కానూరి తాత 9 వ వర్ధంతి సభను ఏప్రిల్ 10 న బయ్యారంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నందున, ఈ సభను విజయవంతం చేయవల్సిందిగా కవులను, కళాకారులను, రచయితలను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేయంయస్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, పూనెం లింగన్న, గంగారపు బిక్షపతి, తొగరు కొమరయ్య, పివైఎల్ రాష్ట్ర నాయకురాలు దనసరి కుమారి, సూర్నపాక రాంబాబు, అచ్చయ్య, పాషా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిటి రణదివే స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను బలోపేతం చేయాలి

### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు

**నవతెలంగాణ-మహబూబాబాద్**

ప్రముఖ కార్మికోద్యమ నేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణధీవె స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను ముందుకు తీసుకొని పోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జీకే కోల్డ్ స్టోరేజ్ వద్ద సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న అధ్యక్షతన బిటి రణదేవే 34 వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రణదీవే బొంబాయిలో 1904 లో జన్మించారు. ముంబై టెక్స్ మిల్స్ కార్మికుల దుర్భర జీవితాలను చూసి వారి హక్కులను సాధించడం కోసం పోరాటాలను చేశారని, ఉన్నత చదువులు చదివినప్పటికీ తన జీవిత కాలమంతా కార్మిక హక్కులు సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు. ఆయన ఎంపీగా గెలిచి కార్మికుల సమస్యల కోసం పార్లమెంట్లో గలమెత్తారని అన్నారు. 1970లో సిఐటియు ఏర్పాటు కీలక పాత్ర పోషించి తొలి అఖిల భారత అధ్యక్షుడిగా పని చేశారని ఆయన దేశంలో జరిగిన అనేక కార్మిక పోరాటాలకు రథసారథిగా పనిచేశారని వారి స్ఫూర్తితో నేడు మోడీ బిజెపి ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలను ఉదతం చేసి కార్మిక హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఈ సభలో సిఐటియు జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్,బత్తుల వెంకన్న, శ్రీను, వీరస్వామి, ప్రసాద్, బాలు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.







**గార్ల :** ప్రముఖ కార్మికోద్యమ నేత, సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణధీవే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సిఐటియు వ్యవస్థపకులు బిటి రణదేవే 34 వర్ధంతిని స్థానిక మంగపతిరావు భవనం లో శనివారం సిఐటియు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రణదివే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు జరిగిన సభలో ఆయన మాట్లాడారు. 1904 లో సంవత్సరంలో జన్మించిన రణధివే ముంబై టెక్స్ మిల్స్ లో కార్మికుల దుర్భర జీవితాలను చూసి వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేశారని, ఉన్నత విద్యను అభ్యసించినప్పటికి తన జీవిత కాల మంతా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని అంకితం చేసి ఆదర్శ కమ్యూనిస్టు గా నిలిచారని చెప్పారు. ఎంపీగా గెలిచిన రణదివే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్‌లో గలమెత్తారని, 1970లో సిఐటియు నిర్మాణం లో ముఖ్య భూమిక పోషించి తొలి అఖిల భారత అధ్యక్షుడిగా ఎన్నికై దేశంలో జరిగిన అనేక కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించారని చెప్పారు.మోడి అనుసరిస్తున్న కార్మిక వ్యతీరేక విధానాలను ప్రతిఘటించేందుకు కార్మీకులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు అంబటి వీరస్వామి, సైజాద్, సుధాకర్, శ్రీను, కోటయ్య, ప్రవీణ్, విజయ్, నవీన్, శ్రీనివాస్, రమేష్, నవీన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జన జాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**నవతెలంగాణ-తొర్రూరు**









కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశ్శస్విని రెడ్డి ఆదేశాల మేరకు శనివారం తుక్కుగూడ లో జరుగు బహిరంగ సభకు నాయకులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి లు ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భారతదేశ దశ - దిశ మార్చుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్,మెరుగు మల్లేశం గౌడ్,నరేందర్ రెడ్డి, సోమిరెడ్డి,వల్లపు యాకయ్య, ఇమ్మడి శ్రీనివాస్, సతీష్,రోహిత్, పూల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవంగర :** తుక్కుగూడ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన తెలంగాణ జన జాతర భారీ బహిరంగ సభకు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. సభకు వెళ్ళే వాహనాలకు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికష్ణ గౌడ్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నేతత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. కాగా తుక్కుగూడ సభలో కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విడుదల చేశారు. సభకు తరలి వెళ్లిన వారిలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, సీనియర్ నాయకులు బానోత్ వెంకన్న, సంకేపల్లి రవీందర్ రెడ్డి, ఉట్ల వీరా రెడ్డి, యూత్ నాయకులు మహేష్, సతీష్ ఉన్నారు.

**బయ్యారం :** తుక్కు గూడ కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వంలో శనివారం మండలంలోని వేంకట్రాంపురం, బాలాజీపేట గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసలయ్య, కిషన్ నాయక్, సోమేశ్, రామూర్తి, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, వీరారెడ్డి, దేవేశ్వరరావు, వెంకన్న, కొండయ్య, రవి నాయక్, యాదగిరి, అర్జున్, కిషన్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రం రూరల్ :** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకంగా నిర్వహిస్తున్న తుక్కుగూడ బహిరంగ సభకు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ ,మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున కేసముద్రం మండలం నుండి మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బయలుదేరడం జరిగింది. జెండా ఊపి ప్రారంభించిన జిల్లా నాయకులు గంట సంజీవరెడ్డి , మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న , పీసీసీ సభ్యులు దస్రు నాయక్ , సీనియర్ నాయకులు బండారు దయాకర్ పట్టణ అధ్యక్షులు రావుల మురళీ ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృతంగా ఓటరు నమోదు ఓటరు అవగాహన కార్యక్రమాలు

### స్వీప్ నోడల్ అధికారి, జినిగు మరియన్న

**నవతెలంగాణ-మహబూబాబాద్**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ శిఅద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు, తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు హక్కు నమోదు - ఓటు హక్కు వినియోగం, తెలంగాణా ఓటరు సంకల్ప పత్రము ప్రతిజ్ఞ, కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కాలేజీలు, హాస్టల్స్, కాలనీలు, తదితర ప్రజలు అధికంగా ఉన్న ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే శనివారం , మహబూబాబాద్ పట్టణంలోని తాసిల్దార్ కూడలి లో మహిళా స్వయం సహాయక సంఘాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సమావేశంలో తెలంగాణ ఓటరు సంకల్ప పత్రం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించామని సమావేశంలో పాల్గొన్న వారందరితో లినా భవిష్యత్తు మన దేశ బలమైన ప్రజాస్వామ్యంతో ముడిపడి ఉంది. అందుకే రాబోయే పార్లమెంటు ఎన్నికలు 2024లో ఎటువంటి భయము, పక్షపాతము లేకుండా మరియు కులం, మతం ప్రాంతం , భాష ఇతర




ప్రలోభాలకు లొంగకుండా నేను తప్పకుండా ఓటు వేస్తానని ఈ సంకల్పన్ని తప్పక నిలబెట్టుకుంటానని ప్రతిజ్ఞ చేస్తున్నానులి అని ప్రతిజ్ఞ చేశారు.

జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును పక్కాగా వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి మరియన్న కోరారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై మేనేజర్ కష్ణవేణి, డిఎస్ఓ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

**నవతెలంగాణ-గార్ల**

వ్యాప్తంగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా అరకొర సౌకర్యాల నడుమ ఉపాధి కూలీలు ఉపాధి పనులు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు అన్నారు. మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామంలో త్రాచు పాముల కుంటలో జరుగుతున్న ఉపాధి పనుల వద్ద కు వెళ్లి శనివారం కూలీ లను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వేసవికాలం నేపథ్యంలో మండుతున్న ఎండ ల్లో పనిచేస్తున్న కూలీలకు పని చేసే చోట టెంట్లు, మంచినీటి సౌకర్యం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు తదితర కనీస వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల పని దినాలు 200 రోజులకు పెంచాలని, రోజుకు 600 రూపాయలు వేతనం చెల్లించాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ




కార్యక్రమంలో ఏ ఐ కే ఎమ్ ఎస్ నాయకులు వి.సక్రు,పూలు, కొక్య, టీక్య, భాస్కర్, ఉదయ్,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.




## తాగునీటి ఎద్దడి పై అప్రమత్తంగా ఉండాలి

### సర్వసభ్య సమావేశంలోఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు

**నవతెలంగాణ- మరిపెడ**

ఎండలు ముదురుతున్న నేపథ్యంలో ప్రజల దహర్తి తీర్చడానికి ఎలాంటి లోటుపాట్లు రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు అన్నారు. శనివారం మరిపెడ మండల సర్వసభ్య సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆమె పాల్గొని మాట్లాడారు గ్రామాల వారిగా పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఎదురవుతున్న పలు సమస్యలపై చర్చించారు అంతేగాక వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. ముఖ్యంగా ఎండాకాలంలో తాగునీరు ,విద్యుత్, వైద్యం, తదితర రంగాల శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆమె అధికారులకు సూచించారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో తాగునీటికి ఇబ్బందులు పడుతూన్న పరిస్థితిని చూస్తున్నామన్నారు. కార్యదర్శులు ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలకు వచ్చే సాధకబాధకాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి అధికారులకు రిపోర్ట్ అందించాలని ఎంపీడీవో జి రేవతి ఈ సందర్భంగా వారిని కోరారు. ఇంకా ఈ సమావేశంలో మండల తహసిల్దార్ డీ సైదులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి రవి, ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు, డీఈలు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీటీసీ

**నవతెలంగాణ-బయ్యారం**

మండలంలోని రామచంద్రాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాలోత్ వాచ్య -నీలమ్మ దంపతుల ప్రథమ కుమారుడి పెళ్ళి వేడుకలో శనివారం ఎంపీటీసీ భూక్య లక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్ పాల్గొని నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్తీ రామస్వామి, సూర్నపాక కష్ణ, ముక్తి. ఉపేంద్ర, శ్రీలత, మాజీ సర్పంచ్ వీరమ్మ, నగేష్, వంశీ, రాజేష్, నర్సింహా, సుజాత, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ, బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**నవతెలంగాణ-బయ్యారం**

లారీ, బైక్ ప్రమాదవశాత్తు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని చర్లపల్లి శివారు టెంకమెత్తల బేస్ క్యాంపు వద్ద లారీ, బైక్ ఢీకొని ఇరువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు పాకాల కొత్తగూడ కార్లయి గ్రామానికి చెందిన కేదాసు ప్రసాద్ కు తీవ్ర గాయాలయ్యాయి, మద్దివంచకు చెందిన సైదమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. కోటగడ్డలోని వారి మావయ్య ఇంటికి వచ్చి వెళ్తుంటే ప్రమాదం జరిగిందని తెలిపారు.

## దయా హృదయుడు సమ్మిగౌడ్

### నిరుపేద వ్యక్తి పార్థివ దేహానికి అంత్యక్రియలు
### ఆపన్నహస్తం అందించిన సమ్మిగౌడ్ ఫౌండేషన్

**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**



రోడ్డు ప్రమాదం జరిగితే పక్కన నుంచి చూసి చూడనట్లు వెళ్లే రోజులలో ఎదుటివారు ఇబ్బందుల్లో ఉంటే సమస్య తీర్చడం కాకుండా చూసి సంతోషించేవారే ఎక్కువ మానవత్వం మాయమై పోతున్న రోజులివి, కాఠిన్యం, కర్కశత్వం పెచ్చుమీరుతున్న కాలమిది.కాని ఆపద ఉందంటే చాలు అరక్షణంలో వాలిపోతూ ఎందరో అభాగ్యుల పాలిట పెన్నిధిగా,నిరుపేదలకు చేయూతగా నిలుస్తున్నారు .దయా హదయుడు చిలువేరు సమ్మిగౌడ్. ఓ పేదింటి పెద్దాయన చనిపోతే అంత్యక్రియలకు డబ్బులు లేని పరిస్థితుల్లో కుటుంబం ఉంటే నేనున్నానంటూ తానే ముందుండి కార్యక్రమాలు నడిపించి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నాడు సమ్మిగౌడ్.శనివారం కేసముద్రం మండల కేంద్రం కేసముద్రం విలేజీలో ఎన్టీఆర్‌నగర్ కాలనీకి చెందిన పల్లకొండ సమ్మయ్య(62) శనివారం అనారోగ్యంతో మతిచెందాడు. సమ్మయ్య భార్య చిలుకమ్మ గత రెండేళ్ల క్రితం కరోనాతో మరణించారు. సమ్మయ్య చిలుకమ్మలకు ఇద్దరు కుమారులు వీరన్న, మహేష్‌లకు ఎలాంటి ఆధారం లేదు. సమ్మయ్య అంత్యక్రియలు నిర్వహించడానికి చిల్లిగవ్వలేదు. సమ్మయ్య శవాన్ని అనాథ శవంలా రోడ్డుపై వేయాల్సి వచ్చింది. ఆ సమయంలో ఎన్టీఆర్‌నగర్ కాలనీ వాసులు సమ్మిగౌడ్ ఫౌండేషన్‌కు సమాచారం అందించిన. వెంటనే స్పందించిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆర్థిక సహాయం అందజేసి పార్థివ దేహానికి దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు సామల నరసయ్య, గండి వీరేందర్‌గౌడ్, కత్తెరశాల శ్రీనివాస్, జల్లే జయరాజ్,రాజ్‌కుమార్, శీలం మహేష్,మంద్రి మహేందర్, ఆలకుంట రవి, మాదగాని శ్రీను, ఉపేందర్, గుత్ప నాగయ్య, ఎన్నమాల ప్రవీణ్,ఆలకుంట ప్రశాంత్,ఎస్కే.పాషా, ఆలకుంట రజిత తదితరులు పాల్గొన్నారు.

## బ్లాస్టింగ్ సమయాన్ని మార్చాలని వినతి

**నవతెలంగాణ-కోల్‌బెల్ట్**



భూపాల్ పల్లి ఏరియా కేటికే ఓసి -2 గనిలో ఎండ తీవ్రత కారణంగా బ్లాస్టింగ్ సమయాన్ని మార్చాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అవుట్ సోర్సింగ్ కార్మికులు గని మేనేజర్ కష్ణప్రసాద్‌కు శనివారం వినతి పత్రం అందించారు. ఎండ తీవ్రత రోజు రోజుకి పెరుగుతున్న దష్ట్యా చలువ పందిళ్లు, చల్లని త్రాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో గని పిట్ సెక్రటరీ ఎండి. కరిముల్లా, సహాయ కార్యదర్శి అల్లి చేరాలు, సేఫ్టీ కమిటీ మెంబెర్ యన్. రవీందర్, ఔట్ సోర్సింగ్ కార్మిక నాయకులు యస్.రాజేష్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులలో ఉన్న సజనాత్మకతను వెలికితీయాలి

**జిల్లా క్షయ,హెచ్ఐవి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రవీందర్**

**నవతెలంగాణ-ములుగు**



విద్యార్థులలో దాగి ఉన్న సజనాత్మకతను వెలికితీయాలని జిల్లా క్షయ,హెచ్ఐవి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పోరిక రవీందర్ తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీయడానికి కృషి చేస్తున్న సన్ రైజర్స్ హై స్కూల్ యాజ మాన్యాన్ని అభినందిస్తూ శనివారం ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని అంశా లపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఆరోగ్యకరమైనఆహార పదార్థాలకు ప్రాధాన్యత గురించి తెలియజేసేందుకు ఫుడ్ ఫెస్టివల్స్ దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పెట్టెం రాజు, వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్‌చ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నాచారంలో తాగునీటి ఎద్దడి ?

**వట్టిపోయిన ఎస్టీ కాలనీలో బోర్**

**మూడ్రోజులుగా రాని మిషన్ భగీరథ నీరు**

**వ్యవసాయ బోర్ బావుల వద్దకు పరుగులు తీస్తున్న గిరిజనులు**

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు మండటంతో భూగర్భ జలాలు ఇప్పటికే అడుగంటాయి. మండలంలో సాగు నీటి ఇబ్బందులే కాకుండా తాగునీటి ఇబ్బందులు సైతం ప్రారంభమైయ్యాయి. ఇందుకు సాక్షాత్తు నిదర్శనమే నాచారం గ్రామంలో ఎస్టీ కాలనీలో (నాయకపోడువాడ) తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఏర్పడింది. వార్డులో ఉన్న బోర్ మోటార్ వట్టిపోవడం, దీనికి తోడుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ అయి మూడ్రోజులుగా నీరు రాకపోవడంతో కాలనీవాసులు గొంతు తడుపుకునేందుకు వ్యవసాయ బోర్ మోటర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. అసలే ఎండలు మండుతున్న నేపథ్యంలో తాగేందుకు గుక్కెడు నీరు లేక అల్లాడుతున్నారు. ప్రాణాలు కాపాడుకునేందుకు వ్యవసాయ బోర్ బావుల వద్దకు నీటికి కోసం వెళితే బోర్ బావుల యజమానులు నీటి కోసం రావద్దని చెబుతున్నట్లుగా గిరిజనులు వాపోతున్నారు. నీటి సమస్యపై స్థానిక అధికారులకు విన్నవిస్తే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులు పలుమార్లు ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. ఇప్పటికైనా గిరిజనుల తాగునీటి సమస్యను పరిస్కారం చేయాలని కోరుతున్నారు.

**తాగునీటి కోసం మూడ్రోజులుగా అల్లాడుతున్నాం : జయ (కాలనీవాసి)**



మా కాలనీలో ఉన్న బోర్ వట్టిపోవడం, మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో గొంతు తడుపుకునేందుకు అల్లాడుతున్నాం. ప్రాణాలు కాపాడుకోవడానికి వ్యవసాయ బోర్ బావుల వద్ద బిందెలు, బకెట్లతో నీరు తెచ్చుకుంటున్నాం. ఇప్పటికైనా అధికారులు తాగునీటి సమస్యను పరిస్కారం చేయాలి.

**మిషన భగీరథ పైపులైన్ మరమ్మతు చేయాలి :పెరక రమేష్ (గ్రామస్తుడు)**



గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడం లేదు. ఎస్టీ కాలనీలో ఉన్న బోర్ బావిలో భూగర్భ జలాలు అడుగంటి చుక్కా నీరు రావడం లేదు. వ్యవసాయ బావుల వద్ద నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి.మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిందని చెబుతున్నారు కానీ, దాన్ని మరమ్మతు చేసి నీటి సరఫరా చేయడంలో అధికారులు విఫల మవుతున్నారు. వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలి.



## విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్**

**నవ తెలంగాణ-గోవిందరావుపేట**

గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాలికి వదిలేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను తీవ్ర సంక్షోభంలో కి నెట్టిందని ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ అన్నారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో కాకతీయ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ రెండవ జిల్లా మహోత్సవ మహాసభను దామర కిరణ్ ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడింది, గత ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికొదిలేసింది, గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ విద్యా రంగం తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టబడింది . 7200 కోట్ల పైచిలుకు పెండింగ్స్ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయి, గత తొమ్మిది నెలలకాలంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ సంక్షేమ శాఖల్లో డైట్ బిల్లులు లేవు. సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడంలో అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి .అనేక విద్యా కేంద్రాల్లో ఫుడ్ పాయిజన్లు, మౌలిక వసతుల కొలత కారణంగా గురుకులాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు సంభవిస్తున్నాయి. మెస్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రతిపాదనలు పేపర్ ప్రకటనలకే పరిమితం అయ్యాయి, గత ప్రభుత్వ హామీ అమలు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసినందుకు 11,000 పైచిలుకు ఉద్యోగాలకు మెగా డీఎస్సీ తీసింది, దీనికి ఎటువంటి న్యాయపరమైన ఆటంకాలు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కేజీబీవీలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గహాలకు నూతన భవనాలు నిర్మించేందుకు బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించింది, సొంత భవనాలు వెంటనే నిర్మించాలి. కార్యక్రమంలో ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నిక ములుగు జిల్లా అధ్యక్షులు జీవన్, జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి,జిల్లా ఉపాధ్యక్షుడు జాగటి రవి తేజ, కావిరీ భైరేష్,జిల్లా సహాయ కార్యదర్శి కోగిల బాలు, జిల్లా కమిటీ సభ్యులు సోడి,అశోక్,మందపల్లి స్వామి ,దుర్గం ఉగెందర్, మడకం సిద్దు, రాంప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.



**రిటైర్డ్ ఉపాధ్యాయులు,ఉద్యోగుల బెనిఫిట్స్ మొత్తాన్ని..**

## నగదు రూపంలో చెల్లించాలి

**పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి**

**నవతెలంగాణ-ములుగు**

ములుగు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల పిజిహెచ్‌ఎం, డీసీఈబి కార్యదర్శి అన్నం విజయమ్మ వెంకటరెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి ఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి హాజరైనారు. ఈ సమావేశంలో శ్రీ పాల్ రెడ్డి విజయమ్మ సేవలను కొనియాడినారు.స్వతహాగా మధుస్వభావి అయిన శ్రీమతి విజయమ్మ సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో పనిచేసి ఎందరో పేద విద్యార్థులను విద్యావంతులను చేయుటకు తన వంతు కషిగా ఎనలేని సేవలు చేశారని కొనియాడినారు. అందుకు తార్కాణం ఈ సమావేశం అని ఇక్కడ పిల్లలు చూపించిన ప్రేమ, అనురాగ ఆప్యాయతలను బట్టి తెలుసుకోవచ్చని వారు అన్నారు. అంతే కాకుండా విజయమ్మ విద్యార్థులతోనూ, తల్లిదండ్రులతోనూ, ఉన్నతాధికారులతో చాలా హుందాగా వ్యవహరిస్తూ తన వత్తి ధర్మాన్ని నెరవేర్చారని చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఉద్యోగి తన సర్వీస్ మొత్తాన్ని ప్రభుత్వ సేవలకు కేటాయించి పదవి విరమణ చేసిన అనంతరం వారికి రావలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి ఆదుకోవాలని అన్నారు.అంతేకాకుండా గ్రాట్యుటీ, పెన్షన్ తదితర అంశాలను అన్నింటిని బాండ్ల రూపంలో కాకుండా నగదు రూపంలో చెల్లించాలని అన్నారు.ఈ విషయమై ప్రభుత్వంలోని పెద్దలతో మాట్లాడి ఉద్యోగికి నగదు రూపంలో లబ్ది చేకూరేలా చూస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని జిల్లా గౌరవాధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు సానికొమ్ము ముకుంద రెడ్డి, వి. కమలాకర్, ఓదెల వేణుగోపాల్, వెంకటాపూర్ మండలాల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్, ఎటునాగారం మండల విద్యాశాఖ అధికారి అనంతుల సురేందర్, సెక్టోరియల్ అధికారులు కాటం మల్లారెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, సాంబయ్య, వెంకటాపూర్ మండల అధ్యక్షులు కోకిల శ్రీరంగం, ప్రధాన కార్యదర్శి ఆడిచర్ల రాజయ్య, ములుగు మండల అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, వెంకటాపురం అధ్యక్షులు బి శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు అంగోత్ రాజు, మల్లయ్య, ప్రమీల, అన్నపూర్ణ, పూర్ణచందర్, శివ ప్రసాద్ పాల్గొన్నారు.



## 12న వామపక్ష పార్టీల జిల్లా సదస్సు

**నవతెలంగాణ-భూపాలపల్లి**

ఈ నెల 12న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా సదస్సును కార్మికులు మేధావులు ప్రజాతంత్ర వాదులు వామపక్ష భావజాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సు విజయవంతం చేయాలని సీపీఐ(ఎం), సీపీఐ, జిల్లా కార్యదర్శులు బందు సాయిలు, కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమిరాజ్ కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ కొమరయ్య భవన్ లో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ జిల్లా సదస్సు కు రాష్ట్ర జిల్లా వామపక్ష పార్టీల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనించాలని అన్నారు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు ప్రధాని అంబానీలకు మోడీ ప్రభుత్వం కట్టబెడుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగ మనుగడకు ప్రమాదమని దేశంలో సీబీఐ పేర్లతో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నాయకులపై అక్రమ కేసులను పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తుందని వివరించారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ప్రజలు గద్దె దించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.అలాగే జిల్లా సధస్సు ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వామ పక్ష పార్టీ నాయకులు సోతుకుప్రవీణ్ కుమార్,క్యాతరాజు సతీష్,వెలిశెట్టి రాజయ్య, సుధాకర్ రెడ్డి, రాంచేందర్, వేముల శ్రీకాంత్, ఎండి సాబీర్, గొనెలా తిరుపతి, ప్రశాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దందాలో ఇరువర్గాల మధ్య గొడవ

**ఒకరిపై ఒకరు దాడి..**

**ఇసుక కట్టడి చేయని అధికారులు**

**నవతెలంగాణ చిట్యాల**

మండలంలోని నవాబుపేట చలివాగు ప్రాంతం నుండి అర్ధరాత్రి అక్రమ ఇసుక దందా రెండు నెలల నుంచి జోరుగా కొనసాగుతుంది. ఈ విషయపై అనేక సందర్భాల్లో స్థానిక ప్రజలు అధికారుల, ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే ఇసుక రవాణాను నిలిపి వేయాలని పోలీసులను ఆదేశించినప్పటికీ ఇసుక బకాసురులు అవేమీ లెక్క చేయకుండా అర్ధరాత్రిలు ఇసుకను తలిస్తున్నారు. కాంగ్రెస్‌కు చెందిన నాయకులు కొంతమంది తమ ఇష్టారాజ్యంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఇతర పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్ నాయకులపైశుక్రవారం రాత్రి దాడికి పాల్పడ్డారు. ఒక వర్గానికి చెందిన వ్యక్తులు మరో వర్గానికి చెందిన ట్రాక్టర్లను ఆపి నానా గొడవ చేశారు. ఈ దాడిలో కాంగ్రెస్ నాయకుడు సర్వశరత్‌కుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఇలాంటి గొడవలు పునరావతం కాకుండా ఉండాలంటే ఇసుక రవాణాపై ప్రభుత్వం, అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరారు. ప్రభుత్వం ఇసుకను గహ నిర్మాణల కోసం స్థానికేతరులకు ఇసుక రవాణా చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో రాత్రులు ఇసుక ట్రాక్టర్ యజమానులు తమ ఇష్టారాజ్యంగా ఇసుక రవాణా చేస్తున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య గొడవలకు దారితీస్తుంది. ప్రజా అవసరాల కోసం పగటి వేళలో ఇసుక రవాణా చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి స్థానికేతరులకు వారి అవసరాల కోసం ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**

పాఠశాల నిర్వహించే సమయంలో పాఠశాలను మూసివేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న చంద్రుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కమ్మరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. స్కూల్ ఓపెన్ చేసి విద్యార్థులు అందరూ కూర్చున్న తర్వాత పాటలు చెప్పే ఉపాధ్యాయులు స్కూల్లో లేకపోవడం సిగ్గుచేటు అని విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా స్కూలు మూసి వెళ్లడం తగదని, తక్షణమే విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.

# ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన ఉండాలి

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**నవతెలంగాణ-భూపాలపల్లి**



పార్లమెంటు ఎన్నికలల్లో పోలింగ్ విధులు కేటాయించబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న ఒక రోజు శిక్షణా తరగతులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పిఓ, ఎపిఓ లతో ముఖాముఖి నిర్వహించి శిక్షణ తరగతుల యొక్క ప్రాధాన్యత ను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహణపై మాస్టర్ ట్రైనర్స్ ఇచ్చే సూచనలపై పిఓలు, ఎపివోలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

రానున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోలింగ్ విధులు కేటాయించిన ప్రిసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులను రెండు బ్యాచ్ లుగా చేసి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బ్యాచ్ కి ఈ నెల 4వ తేదీన శిక్షణ ఇచ్చామని రెండవ బ్యాచ్ కు శనివారం శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పిఓ, ఎపిఓలు ఎన్నికల ప్రక్రియలో కీలక భూమిక ఉంటుందని అందుకోసం పక్కాగా సమాయత్తం అయ్యేందుకు ఈ యొక్క శిక్షణ తరగతులు దోహద పడతాయన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలు పక్కాగా, నిక్కచ్చిగా, నిష్పక్షపాతంగా పాటించాలని ఇందుకోసం తెలుగులో తయారు చేయబడిన పిఓల (కరదీపిక) హ్యాండ్ బుక్స్‌ను అందచేస్తునట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియకు సమయం ఉన్నందున కరదీపికను పిన్ టు పిన్ చదివి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారని ఎలాంటి మొహమాటం లేకుండా సందేహాలను నివత్తి చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల నియమాల ప్రకారం పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించుటకు పూర్తిస్థాయిలో సన్నదం కావాలని అన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల కనెక్షన్లు లో ఏదేని సమస్య వస్తే తక్షణం తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చాలా ముఖ్యమని ఓటు హక్కు వినియోగం అత్యంత రహస్యమని ఏర్పాట్లుపై అవగాహన ఉండేలా చూడాలన్నారు.ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనలపై అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, ముఖ్యమైన నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉంటే పోలింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సజావుగా సక్రమంగా నిర్వహించవచ్చని తెలిపారు. ఏదైనా సమస్యలు, సందేహాలు, సలహాలు, సూచనల కోసం మాస్టర్ ట్రైనర్స్ ను సంప్రదించాలని ఆయన సూచించారు.

పోలింగ్ కేంద్రం పరిధిలో వంద మీటర్ల పరిధిలో రెండు రోజుల వరకు ప్రిసైడింగ్ అధికారికి జ్యుడీషియల్ పవర్స్ ఉంటాయని, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ఎన్నికల కమిషన్ నిబంధనలు తు.చ. తప్పకుండా పాటించాలని, వాటిపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. రెండో బ్యాచ్‌లో గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీస్‌లు జారీ చేయాలని, ఎన్నికల సంగం నిబంధనలు మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మేనేజ్మెంట్ నోడల్ అధికారులు శామ్యూల్, అవినాష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# గొత్తికోయగూడాల్లో కనీస వసతులు కల్పించాలి



**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ**

గొత్తికోయ గూడేల్లోని నివాసం ఉంటున్న గిరిజనులకు కనీస వసతులు కల్పించడానికి అధికారులు కషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. శనివారం మండలంలోని గుండెంగవాయి గొత్తికోయగూడెంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీజలతో కలిసి పర్యటించి గిరిజనులతో మమేకం అయ్యారు. రవాణా, తాగునీరు, వైద్యం, ఆహారం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం గిరిజనులతో ఆమె మాట్లాడారు. ములుగు జిల్లాలోని గొత్తికోయ గుంపులలో గిరిజనులకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, గిరిజనులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వేసవి కాలంలో ఎండల తీవ్రతా ఎక్కువగా ఉందని ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. పనులకు వెళ్లే సమయంలో మార్పులు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా గుంపు ప్రాంతాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు ఎక్కువగా వినియోగించే చెలిమే తాగు నీటిని పరీక్షించారు. నీరు స్వచ్ఛమైనప్పటికీ ఆరోగ్య దష్ట్యా వేడి చేసి చల్లార్చిన నీటిని సేవించాలని తెలిపారు. గర్భిణులు తమ వివరాలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని, సంబంధిత ఏఎన్ఎం ఆశా వర్కర్స్ సహాయంతో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రసవ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సొంత వైద్యం చేయడం తల్లి బిడ్డకు ప్రమాదమని సూచించారు. గిరిజనుల ఆరోగ్యం విషయంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ పరిధిలోని గుంపు ప్రాంతాలను నిరంతరం ఆశ వర్కర్స్ , ఏఎన్ఎం లు నిరంతరం పర్యటించాలన్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించడంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం గిరిజనుల జీవన విధానం, వారి యొక్క దినచర్య, వేసవికాలంలో అటవీ ప్రాంతంలో లభ్యమయ్యే ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే బడికి ఎంత మంది పిల్లలు వెళ్తున్నారని తల్లిదండ్రులను ప్రశ్నించగా 32 మంది బడికి వెళ్తున్నారని, బూటారంలో ఉన్న స్కూల్‌కు వస్తున్నట్లు ఉపాధ్యాయుడు తెలిపారు. స్కూల్‌కు ఉపాధ్యాయుడు వస్తున్నారా సక్రమంగా అని ప్రశ్నించగా వస్తున్నారని వివరించారు. బడికి అందరిని పంపించాలని, పనికి తీసుకవెళ్లొద్దని తల్లిదండ్రులను కలెక్టర్ కోరారు. తెల్లరేషన్ కార్డులు అందరికి ఉన్నాయా లేదా, ఎంతమందికి లేవని వివరాలను సేకరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఆదార్ కార్డులు ఉన్నాయా లేదా , ఇంకా ఏ సమస్యలున్నా తమకు చెప్పాలని కోరారు.

**వైద్య శిబిరం**

గిరిజనులకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అలెం అప్పయ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. 100 మందికి వివిధ ఆరోగ్య పరీక్షలు , 25 మందికి మలేరియా , 15 షుగర్ పరీక్షలు చేసామని, గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్ డి ఈ వెంకట సతీష్ ఏఈ మోహన్ భగీరథ గ్రిడ్ అధికారిని సంధ్యారాణి, వైద్యాధికారిని సుమలత కమల శ్రీనివాస్ ఆదిలక్ష్మి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వడదెబ్బ పట్ల జాగ్రత్త వహించాలి

**కాళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుస్మిత**

**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**



ప్రజలు వడదెబ్బ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు వహించాలని కాళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుస్మిత సూచించారు. పొలం పనులకు వెళ్లే కూలీలు, ఉపాధి హామీ కూలీలు 11లోపే పనులు ముగించుకోని ఇండ్లకు వెళ్లాలన్నారు. బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టవల్, గొడుగు వంటికి వెంట తీసుకెళ్లాలని తెలిపారు. వీలైనంత వరకు తెల్లని కాటన్ దుస్తులను ధరించాలన్నారు. బయటి ఫుడ్, ఫ్రైడ్ ఆహార పదార్థాలు తీసుకోవద్దని, చల్లని పానీయాలు జ్యూస్, కొబ్బరి బోండాలు, మజ్జిగ వంటివి తీసుకోవాలని సూచించారు. ఎవరైన వడదెబ్బకు గురైతే చల్లని నీటితో తడిపిన గుడ్డలో శరీరం మొత్తం తుడవాలి, ఓఆర్ఎస్ ద్రావణంను తాగించాలి. ఓ.ఆర్.యస్. లేకపోతే చిటికెడు ఉప్పు, తగినంత పంచదార కలిపి తాగించాలి. అపస్మారకస్థితిలో ఉన్నట్టయితే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య అందించాలని సూచించారు.

# కేటీపీపీలో రక్తదాన శిబిరం

**నవతెలంగాణ-గణపురం**



మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో శనివారం వరంగల్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని చీఫ్ ఇంజనీర్ ముస్త్యాల సిద్ధయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రక్తదానం చేయడం వల్ల మరొకరి జీవితాన్ని కాపాడవచ్చని అన్నారు. అన్ని దానాల కన్నా గొప్పదానం రక్తదానం అన్నారు.కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్‌లు పీవీవీ మురళీమోహన్ , ఐవీఎల్ కోటేశ్వరరావు స్టేజ్ -1, సి.హెచ్. ప్రకాష్ స్టేజ్-2, రామ్ ముత్యాలరావు సివిల్, జె. రామకష్ణ కోల్ ప్లాంట్, ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు కార్మిక సంఘాల నాయకులు రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికోద్యమ నేత బీటీ రణదీవే

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

**నవతెలంగాణ-ములుగు**

కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక ఆలిండియా అధ్యక్షులు బీటీ రణదీవే 34వ వర్ధంతిని సిఐటియు ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో అతని చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా సత్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటిఆర్ ఒక గొప్ప సిద్ధాంత వేత్త,కార్మిక వర్గ మేధావి అన్నారు. శ్రామిక మహిళలని సంఘటితం చేయడంలో పురుషాధిక్యత సమాజంలో ఫ్యూడల్ భావజాలానికి వ్యతిరేకంగా స్త్రీలను సంఘటిత పరచి పోరాటం చేసి కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడు అన్నారు.కార్మిక హక్కుల కోసం కనీస వేతనాల కోసం పోరాటం చేసిన ఒక గొప్ప సంఘ కర్త అన్నారు ఈ పది సంవత్సర కాలంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికుల పొట్టలు కొట్టే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. మతోన్మాద బిజెపిని కార్మిక వర్గం అంతా కలిసి ఓడించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వేల్పుల మహేష్, ఆర్ నీలాదేవి, కె రవీందర్, జడల రాజు, సరిత,రజిని,స్వప్న, అనూష, వనిత తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరు నాగారంలో దొంగలు బాబోయ్ దొంగలు

## వరుస దొంగతనాలతో భయం గుప్పెట్లో ప్రజలు

## నాగేశ్వరరావు ఇంట్లో మళ్లీ చోరీ

**నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ**

ములుగు జిల్లా ఏటూరునాగారంలో వరస దొంగతనాలతో ప్రజలు ప్రతిరోజు రాత్రి భయం గుప్పెట్లో కాలాన్ని గడుపుతున్నారు. తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తున్నారు. దొంగలు పోలీసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు. ఎత్తిస్తున్నారు. మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం ప్రాంతంలో నివాసం ఉంటున్న నెంద్రకంటి నాగేశ్వరరావు ఇంట్లో దొంగలు శుక్రవారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగతనానికి పాల్పడి ఇంట్లో ఉన్న బీరువాను పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. తెల్లవారు ఇంటి పక్కనే ఉన్న వాళ్ళు నాగేశ్వర్‌రావు ఇంటికి వెళ్ళే సరికి ఇంటి తాళాలు పగల గొట్టి ఉండడంతో వారు పోలీస్‌లకు, ఇంటి యజమానులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ గుర్రం కష్ణ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఇంట్లో వాళ్ళు ఎవరు లేక పోవడంతో ఎంత మేరకు డబ్బులు, విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు అన్నది విషయం తెలియాల్సి ఉందన్నారు. ఇందులో భాదకరమైన విషయం ఏమిటంటే ఇదే ఇంటిలో గత ఏడాది అక్టోబర్ 10న దొంగలు చొరబడి రూ.4 లక్షల నగదు, 15 తులాల బంగారం, ఇతర వెండీ వస్తువులు దొచుకవెళ్లారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే మరోమారు అదే ఇంటిలో దొంగలు చొరబడి సొత్తు దోచకపోవడం శోచనీయం. గత నెలలో అదనపు కలెక్టర్ మదుసూదన్ ఇంటిలో దొంగలు చొరబడడం, అది సీసీ కెమెరాలో రికార్డు కావడం అందరికి తెలిసిందే. అయితే దొంగలు రోజు రోజుకు వారి సత్తాను చూపిస్తున్నారు. ఎదో చోట దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. పోలీసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు. సీఐ, ఎస్సైలు గస్తీ తిరుగుతున్నప్పటికీ దొంగతనాలు మాత్రం అదుపులోకి రావడం లేదని ప్రజలు వాపోతున్నారు.

## గాయపడ్డ వ్యక్తి మృతి

**నవతెలంగాణ-మంగపేట**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మండలంలోని చుంచుపల్లి గ్రామానికి చెందిన బోడ శ్రీనివాస్ (35) శనివారం మృతిచెందాడు. గత నెల పదిహేనవ తేదీన ఏటూరునాగారం నుండి మంగపేట వైపు వస్తుండగా జీడి వాగు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీను తలకు దెబ్బలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. హుటాహుటిన హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం ఇటీవల హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో శనివారం మరణించినట్లు మతుని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## జూన్ 10 నాటికి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలి

**నవతెలంగాణ-ములుగు**



మన పిల్లల బంగారు భవిష్యత్తు కోసం చేపడుతున్న ప్రభుత్వ పాఠశాలల అభివద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ తో కలిసి ప్రభుత్వ పాఠశాలల అభివద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రతి పాఠశాలలో ఉన్న ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి ఆదర్శ మహిళ కమిటీలో చోటు కల్పించడం జరుగుతుందని, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలికి, ప్రధానోపాధ్యాయులకు జాయింట్ చెక్ పవర్‌తో ప్రత్యేక బ్యాంకు ఖాతాను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా 353 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వాటిలో 122 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, మిగిలిన 231 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పనకు పనులు చేపట్టాలని తెలిపారు. ఏప్రిల్ 15 వ తేదీ నుండి పనులను ప్రారంభం కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను గుర్తించాలని, వాటికి ప్రతిపాదనలు రూపొందించి పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు, బాలుర టాయిలెట్లు, త్రాగు నీటి సరఫరా, తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో జూన్ 10 నాటికి మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల అభివద్ధి , మౌలిక వసతుల కల్పనకు సంబంధించి నిధులకు ఎటువంటి కొరత లేదని, పనులు జరిగిన వెంటనే సంబంధిత బిల్లులను జిల్లా స్థాయిలో క్లియర్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌలిక వస్తువుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీర్లు, ఈడిఎం దేవేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్వీపి సూర్య చంద్ర కళ

**నవతెలంగాణ-ములుగు**



ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్వీపి సూర్య అన్నారు.జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల సూచనల మేరకు శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,జిల్లా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం లో భాగంగా కోర్ట్ ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్వీపి సూర్య చంద్ర కళ పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా పని ఒత్తడిలో మన ఆరోగ్యం పై శ్రద్ధ వహించడం లేదనీ, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని తెలిపారు. అలాగే ఆరోగ్యంగా ఉండాలంటే ఆహ్లాద కరమైన వాతావరణంలో ఎలాంటి ఒత్తిడికీ గురి కాకుండా పని చేయాలని తెలిపారు. కోర్ట్ ప్రాంగణంలో ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిచి నందుకు మెడికల్ ఆఫీసర్స్, వారి సిబ్బందికి ప్రతేక కతజ్ఞతలు తెలియ చేశారు.జ్యూడిషల్ ఆఫీసర్స్, న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోన్నారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టీ.మాధవి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి. రామ మోహన్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్య రాణి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వినయ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి కే సునీల్ కుమార్ , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, బానోతు స్వామి దాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, ఆర్ రాజకుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు వై. నర్సిరెడ్డి, మేకల మానస, పి అర్చన, ఆర్. కుమారస్వామి, మేకల అశోక్, ఆర్. రాజకుమార్, బి చంద్రయ్య మెడికల్ సిబ్బంది, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగంలో విజయమ్మ సేవలు మరువలేనివి

## జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి

**నవతెలంగాణ-ములుగు**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ములుగు ప్రధానోపాధ్యాయులు, డిసిఇబి ములుగు జిల్లా కార్యదర్శి ఎన్నం విజయమ్మ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ సభ శనివారం పాఠశాల ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు రాజేందర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని హాజరు కావడం జరిగింది. అనంతరం డిఇఓ పాణిని మాట్లాడుతూ విజయమ్మ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని ముఖ్యంగా ములుగు జిల్లాలో వారి సేవలు అనిర్వచనీయం అని అన్నారు. వారు ఏ బాధ్యతలు అప్పజెప్పిన విధి నిర్వహణలో వెనక్కి తగ్గకుండా విజయవంతంగా పూర్తి చేస్తారని, అందరి మనసులో సుస్థిర స్థానం సంపాదించారని వారు కొనియాడారు. ములుగు జిల్లాలో విజయమ్మ గారు అజాతశత్రువు అని, అందరూ అధికారులతో ఉపాధ్యాయులతో సంఘ బాధ్యులతో స్నేహపూర్వకంగా వ్యవహరించి డిసిఇబి కార్యక్రమాలు నిరాటంకంగా జరగడంలో తనదైన శైలిలో విజయవంతం అయ్యారని కొనియాడారు. వారి విశ్రాంత జీవితం కూడా ఆయు రారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూ గాలని కోరుకున్నారు. అనంతరం విజ యమ్మ మాట్లాడుతూ చిన్నప్పటినుండి తాను చదువుపై ఎంతో మక్కువతో ఇష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చానని, తన ఉద్యోగ జీవితంలో సఫలీకతం కావడానికి తన భర్త ముద్దసాని వెంకటరెడ్డి సహకారం ఎంతగానో ఉందని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ములుగు మాజీ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మధురకవి కష్ణమూర్తి, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11,12న గిరిజన విద్యార్థుల రాష్ట్ర సదస్సు

**నవతెలంగాణ-మంగపేట**



ఏటూనాగారం మండలకేంద్రంలో ఈ నెల 11, 12 తేదీల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరగనున్న గిరిజన విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని రామకష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రాజుపేట గ్రామంలో చౌలం బాబు అధ్యక్షత ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగ రమేష్ గిరిజన విద్యార్థుల రాష్ట్ర సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనుల విద్యాభివధి జరగాలని, గిరిజనులు అక్షరాస్యత సాధించి, ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించాలనే దక్పథంతో అనేక పథకాలను పాలకులు రూపొందిస్తున్నారు కానీ ఆచరణలో ఆర్భాటాలు తప్ప గిరిజన ప్రజల, విద్యార్థుల నిరుద్యోగుల జీవితాలలో నిజమైన మార్పును తీసుకురావటానికి అభివద్ధికి చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివద్ధికి చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని తెలిపారు. అవసరం ఉన్న ప్రాంతాల్లో జూనియర్, డిగ్రీ ఇతర ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన విద్యార్థులు చదువుతున్న వసతి గహాలు,ఆశ్రమ పాఠశాలలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.లీ సదస్సుకు గిరిజన విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని నాగ రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, మండల కమిటీ సభ్యులు డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఏఈడబ్ల్యుఎస్ కాళేశ్వరం

## జోనల్ అధికారప్రతినిధిగా రాజయ్య

### ఏవైయు ఉమ్మడి జి5 అధ్యక్షుడుగా మహ్మద్ రహీం

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు కాళేశ్వరం జోనల్ ఐదు జిల్లాల యువజన అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, లింగమల్ల సునీల్ సూచన మేరకు ఏఈడబ్ల్యుఎస్ కాళేశ్వరం జోనల్ అధికార ప్రతినిదిగా వనపాకల రాజయ్యను, ఏవైయు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడుగా మహమ్మద్ రహీం ఖాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నియామకపత్రాన్ని అందజేశారు. తమపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కాళేశ్వరం జోనల్ నాయకులు కుమార్‌యాదవ్, బండి సుధాకర్ లకు రాజమ్మ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతపై ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీకి మంచి పేరు తీసుకవస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కొండ రాజమ్మ,కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, ఏఎఫ్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్ర సారయ్య, ఏవైయూ జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్ పాల్గొన్నారు.

# వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నవతెలంగాణ-భూపాలపల్లి**



వేసవిలో ప్రజలు వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వివిధ శాఖల అధికారులతో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న రెండు నెలలు జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ఎండదెబ్బ వల్ల ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపైఅధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర మందులతో పాటు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని గ్రామ స్థాయిలో ఏ.ఎన్.ఎం, ఆశా వర్కర్లకు వడదెబ్బ తగిలితే చేయవలసిన అత్యవసర వైద్య సేవల గురించి శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రజలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని గ్రామాలలో, పట్టణాలలో, పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో, కార్మికులు పని చేయు ప్రాంతాల్లో బస్టాండ్ లలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర వైద్య సేవల కోసం అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఉష్ణోగ్రతలు పెరిగి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు వేడెక్కి కాలిపోయే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ క్షేత్రాలలో పని చేసే రైతులు మధ్యాహ్నం సమయంలో పురుగు మందులు పిచికారి చేస్తే అస్వస్థకు గురి అయ్యే అవకాశం ఉంటుందని వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే రైతులు ఉదయం 11:00 గంటల వరకు పనులు ముగించు కోవాలని తిరిగి సాయంత్రం 5:00 గంటల తర్వాత పనులు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికలలో , గ్రామపంచాయతీలలో ఏ.ఈ.ఓ ల ద్వారా వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించాలని, అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులు మధ్యాహ్న సమయంలో గొడుగు ఏర్పాటు చేసి ఇళ్లకు తీసుకువెళ్లి వదలాలని, అంగన్వాడీ కేంద్రాలలో పోషన్ వాటిక లో ఏర్పాటు చేసిన మొక్కలు ఎండవల్ల చనిపోకుండా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. 0-6 సంవత్సరాలలోపు చిన్నారులు వేసవితాపం మరణిస్తే అందుకు గల కారణాలను గుర్తించి నివేదిక తయారు చేయాలని అన్నారు. గ్రామాలు, మేజర్ గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీ పరిధిలో ఐస్ తయారు చేసి విక్రయిస్తున్న వారిని గుర్తించాలని ఐస్ తయారి నాణ్యతను తనిఖీలు చేపట్టాలని అన్నారు. అంతే కాకుండా రోడ్ల పై వివిధ రకాల. పండ్ల రసాలు, మజ్జిగ, ఐస్ క్రీమ్ విక్రయాలు నిర్భహిస్తున్న ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయాలని అన్నారు. ఆర్ డ బ్లూఎస్ అధికారులు జిల్లాలో నిర్వహిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసి నీటి నాణ్యతను పరిశీలించి నివేదిక అందించాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న రెండు నెలలు చాలా కీలకమని ప్రతి వారం ఆయా శాఖల అధికారులు నివేదిక అందచేయాలని, వడదెబ్బ వల్ల ఏదైనా సంఘటన జరిగితే సంబందిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్. హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యాన అధికారి సంజీవరావు, విద్యుత్ శాఖ ఈ.ఈ మల్హార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ సభకు

## తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**నవతెలంగాణ-చిట్యాల**

చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో చలో తుక్కుగూడ హైదరాబాద్ బహిరంగ సభకు శనివారం భారీగా తరలి వెళ్లిన గ్రామ మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ కు తరలి వెళుతున్న చలో తుక్కుగూడ బస్సు కు జెండా ఊపి ప్రారంభించిన అధ్యక్షుడు గుట్లా తిరుపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీలు దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకరావడానికి దేశవ్యాప్తంగా అనేక సభలు నిర్వహిస్తూ పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాల్లో అమలు చేస్తూ దేశవ్యాప్త మార్పు కోసం ఇండియా కూటమిని ఏర్పాటు చేసి అదే క్రమంలో తెలంగాణలో తలపెట్టిన బహిరంగ సభకు హాజరవుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేయనున్నట్లు తెలిపారు. నాయకులందరూ హాజరవుతున్న భారీ బహిరంగ సభకు చిట్యాల మండలం నుంచి కాంగ్రెస్ వాదులు మేధావులు గ్రామ మండల జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య , వికలాంగుల జిల్లాఅధ్యక్షులు కొడారి సారయ్య దళిత కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ రవీందర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శిలు గడ్డం కూర రవీందర్ రెడ్డి మండల ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బోట్ల రవి నందరాజు నాయక్ ఓబిసి మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణగౌడ్ గ్రామ అధ్యక్షులు బండి రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు.

**మల్హార్‌రావు :** జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తక్కుగుడలో నిర్వహించిన జన జాతర సభకు తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో మండలంలోని తాడిచెర్ల, రుద్రారం తోపాటు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు శనివారం తెలంగాణ జన జాతర సభ తుక్కుగూడకు వివిధ వాహనాల్లో తరలి వెళ్లారు.

### కూలీలకు ఉపాధి

## పనులు కల్పించకపోతే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా

**నవతెలంగాణ భూపాలపల్లి**

కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి ఉపాధి హామీ పథకం పనులు కల్పనపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, టీసీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పథకం పనులకు హాజరవుతున్న కూలీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా 100 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 200మంది కూలీలకు తగ్గకుండా పనులు కల్పించి రూ.300 వేతనం చెల్లించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పనుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పనులు జరిగే స్థలాల వద్ద కూలీలకు తాగునీరు, నీడ కొరకు షేడ్ నెట్స్, ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ఉదయం 6 నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4గంటల నుండి 6 గంటల వరకు వాతావరణం చల్లగా ఉన్నప్పుడు పనులు చేపట్టాలని తెలిపారు. కూలీలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. కూలి పెరుగుదలకు చేపట్టాల్సిన అంశాలను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ భవాని శంకర్ ప్రసాద్, జెడ్పీసీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ, అదనపు డిఆర్డీఓ, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఎంలు టిఏలు, టిసిలు, ఫీల్డ్ అసిస్టెన్స్ తదితరులు పాల్గొన్నారు.



### మత సామరస్యం

## వెల్లువిరియాలి: ఎస్సై

**నవతెలంగాణ-మంగపేట**

కుల, మత, జాతి భేదాలకు తావివ్వని లౌకిక రాజ్య భావనతో హిందూ ముస్లిముల మధ్య మతసామరస్యం వెల్లి విరియాలని ఎస్సై గోదరి రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మసీదులో జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎస్సై రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లిం సమైక్యతను చాటుతూ జ్వాలా ట్రస్ట్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం అభినందనీయమన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు జాతి,మత వర్గ వైషమ్యాలను మరచి మానవులంతా ఒక్కటే అనే నినాదంతో కలసి మెలసి జీవించాలని అన్నారు. ఐక్యతతోనే శాంతి భావం వెల్లివిరిసి దేశం ప్రగతి బాటలో పయనిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్, గౌరవ సలహాదారులు సయ్యద్ బాబా, కార్యదర్శి బండపల్లి రవి, ప్రచార కార్యదర్శి మహమ్మద్ ఇంతియాజ్, గగ్గూరి మహేష్ కార్యవర్గ సభ్యులు ఖాలీద్, అఫ్రోజ్, ముజీమ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు

### జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో

### మెడికల్ క్యాంపు , న్యాయ అవగాహన సదస్సు

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**





ఆరోగ్యమే మహా భాగ్యం అని, ఆరోగ్యంగా వున్నప్పుడే మనుషులు అన్ని పనులను సక్రమంగా చేస్తారని జయశంకర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం డి ఎల్ ఎస్ ఏ హాలులో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. దానికంటే ముందు కోర్టు సిబ్బంది, న్యాయవాదులు,కోర్టు కానిస్టేబుల్స్‌తో సమ న్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడుతూ.... ప్రతి మనిషి నిత్య జీవితంలో ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని జడ్జి సూచించారు. ఆరోగ్యాన్ని మనం డబ్బుతో వెల కట్టలేమని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు తమ తమ ఆరోగ్యాలను కాపాడు కోవడానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సంస్థాగత విషయాలపై సిబ్బందికి, న్యాయవాదులకు వివిధ సూచనలు చేశారు. జడ్జి స్వయంగా పాల్గొని బి పి, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. కోర్టు సిబ్బంది, న్యాయ వాదులు, కోర్టు కానిస్టేబుళ్ళు అందరూ కూడా బిపి, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, ఏ. ఓ. అనితావాని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కే. సురేష్ కుమార్ గారు, ప్రధాన కార్యదర్శి బల్లా మహేందర్ గారు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ మెరుగు రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుభాష్, డాక్టర్ సంపత్, అన్ని కోర్టుల సిబ్బంది, న్యాయవాదులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

బచ్చన్నపేట మండల కేంద్రంలో పురగిరి క్షత్రియ పెరిక సంఘం పూర్వ అధ్యక్షుడు మాడిశెట్టి రాజయ్య సతీమణి మాడిశెట్టి అండాలు మృతి చెందింది. శనివారం ఆమె మతదేహంపై పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వీరి వెంట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్దులు, జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కష్ణమూర్తి, సంగ పూర్వ అధ్యక్షులు బోడ కుంటి మల్లయ్య, భూసాని బాలరాజు, సందెల సత్యనారాయణ, పర్వ సంఘ అధ్యక్షులు లెంకల కరుణాకర్, కుల సభ్యులు సందెల శ్రీధర్, ముత్తినేని ఈశ్వరయ్య, సందెల సతీష్ కుమార్, సందెల వెంకటేష్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
8
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం | ఏప్రిల్ 07, 2024 | www.navatelangana.com


## తుక్కుగూడ సభకు వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ములుగు

తుక్కుగూడ మహాసభకు జిల్లా నుంచి నాయకులు,కార్యకర్తలు వెళ్తున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ శనివారం జిల్లా కేంద్రంలో బహిరంగ సభ పోస్టులను ఆవిష్కరించి, వాహనాలను ప్రారంభించారు. ఈ భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ముఖ్య అతిథులుగా హాజరవుతున్న శుభ సందర్భంగా జిల్లా నుండి కాంగ్రెస్ నేతలు సభను విజయవంతం చేయడానికి తమ వంతు కృషిగా బయలుదేరారు. ఈ సందర్భంగా అశోక్ గ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే భారతావనికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, అరవై యేండ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దొరల పాలనలో తెలంగాణ రాష్ట్రం చితికి ఛిద్రం అయిందని, తెలంగాణ ప్రజలు దొరను గద్దె దింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని అలాగే కేంద్రంలో కూడా మతతత్వ పార్టీ అయిన బీజేపీ పార్టీనీ గద్దె దింపడమే లక్ష్యంగా ప్రజలందరూ పని చేస్తున్నారని, కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీనే అని, రాహుల్ గాంధీ గారు ప్రధాని అవ్వడం ఖాయమని అన్నారు.

**గోవిందరావుపేట :**

తుక్కుగూడ జన జాతర మహాసభకు కాంగ్రెస్ శ్రేణులు శనివారం మండలం నుండి భారీగా తరలి వెళ్లారు. మండల నాయకత్వంలో మహిళ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, ఇతర ప్రజాప్రతినిధులు భారీ స్థాయిలో ప్రజలకు తరలించారు.

# బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మారుస్తాం

### బీఆర్ఎస్ హయాంలోనే అభివద్ధి
### రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్
### రైతులకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలి
### మాజీ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-డెస్క్



బీఆర్ఎస్ ను టీఆర్ఎస్‌గా మారుస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలో గల తెలంగాణ రైతాంగ సైదా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ సమీపంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు దీక్షలో పాల్గొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పేరును టిఆర్ఎస్ గా మార్చేందుకు అధినేత కెసిఆర్ ఉన్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంతో పాటు రాష్ట్రం బిఆర్ఎస్ పాలనలో అభివద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన వాగ్దానాలకు తెలంగాణ ప్రజలు మోసపోయి గోసపడుతున్నారని అన్నారు. రైతులు సాగు చేసుకున్న పంటలు ఎండిపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రికెట్ చూడడం హాస్యాస్పదమన్నారు. పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు రూపాయలు రెండు లక్షలు రుణమాఫీ చేయాలని, రైతు పండించిన వరి ధాన్యానికి కింటాకు 500 బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ సాకుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఈ నెల 14న అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఈ నెల 7వ తేదీన ఉత్సవ కమిటీని ఎన్నుకోనున్నట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ ఎన్నిక మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రజాసంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని అయ్యప్ప టెంపుల్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు కాగా ఒక్కరు చనిపోయారు. వివరాల్లోకెళ్తే.. కాటారం నుండి మహాదేవపూర్‌కు వస్తుండగా ఆటో ప్రమాదానికి గురై అందులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలు కాగా ఒకరి పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. మతుడు మండలంలోని సూరారం గ్రామానికి చెందిన పులియాల మల్లేష్ (21)గా గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# విద్యుత్ అధికారుల సమన్వయ లోపం

### గాలిలో కలుస్తున్న కట్టర్ల ప్రాణాలు
### సిబ్బంది లేకనే కట్టర్లకు గండం
### విద్యుత్ గాదంతో మతి చెందిన కట్టర్ శ్రీశైలం
### ఆందోళనలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు
### మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్

నవతెలంగాణ-వరంగల్ డెస్క్



విద్యుత్ అధికారుల సమన్వయ లోపం కట్టర్లకు శాపంగా మారింది. విద్యుత్ శాఖలో సరిపడా సిబ్బంది లేకపోవడంతో, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఖాళీలను భర్తీ చేయకపోవడంతో విద్యుత్ శాఖలో రోజువారి కూలీగా పనిచేస్తున్న కట్టర్లు మత్యువాత పడుచున్నారు. మండలంలోని తీగారం గ్రామానికి చెందిన బైకాని శ్రీశైలం 30 గత పది సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో కట్టర్ప గా నిచేస్తున్నాడని విద్యుత్ శాఖ అధికారులతో పాటు పోలీసులు, స్థానికులు తెలిపారు. మండలంలోని వల్మీడీ గ్రామానికి చెందిన డి సి సి బి బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగి వీరమల్ల సురేందర్ వల్మిడి శివారులో గల వావిలాల సబ్ స్టేషన్ నుండి మల్లంపల్లి శివారు కురుమ గూడెం విద్యుత్ ఫీడర్ పై ఉన్న ట్రాన్స్ఫార్మర్తుల కోసం, వల్మిడి సబ్ స్టేషన్ నుండి విద్యుత్ అధికారుల అనుమతితో ఎల్ స తీసుకున్నాడని తెలిపారు. విద్యుత్తు సప్లై వావిలాల సబ్ స్టేషన్ నుండి ఉండగా, ఎల్సి తీసుకున్నది వల్మీడీ సబ్ స్టేషన్ నుండి అని తెలిపారు. ఎల్ తీసుకోవడంతో విద్యుత్ సరఫరా నిలిపి వేశారని కట్టర్ గా పనిచేస్తున్న శ్రీశైలం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పైకి ఎక్కి మరమ్మత్తులు చేయబోయే క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ తగాదానికి గురయ్యాడని తెలిపారు. దీంతో శ్రీశైలం కు బలమైన గాయాలయ్యాయని, విద్యుత్ గా దానికి గురై అక్కడికక్కడే మతి చెందాడని తెలిపారు. శ్రీశైలం మతితో కుటుంబంతో పాటు గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. విద్యుత్ శాఖలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల సంఖ్య పెరగడంతో పాటు నూతనంగా విద్యుత్ మరమ్మతులు చేస్తున్నప్పటికీ సిబ్బందిని రిక్రూట్మెంట్ చేయకపోవడంతో కిందిస్థాయి ఉద్యోగులు మత్యువాత పడుతున్నారని తెలిపారు. ఒక్కో సిబ్బందికి నాలుగు నుండి 6 గ్రామాలు ఉండటం విశేషం. అరకొర విద్యుత్ అధికారుల వల్ల కట్టర్లపై మరమ్మతు భారం పడడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికే జనగామ జిల్లాలో ముగ్గురు కట్టర్లు మత్యువాత పడ్డారు. కట్టర్ శ్రీశైలం కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆందోళనకు దిగారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మతుడికి భార్యతో పాటు కుమారుడు కుమార్తె ఉన్నారని, భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయి ప్రసన్నకుమార్ తెలిపారు.

**శ్రీశైలం కుటుంబానికి 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి విద్యుత్ శాఖ ఏఈ ని సస్పెండ్ చేయాలి : తెలంగాణ ఎలక్ట్రిసిటీ, ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు**

విధి నిర్వహణలో ఉంటూ విద్యుదగాధంతో మతి చెందిన విద్యుత్ శాఖ కార్మికుడు బై కానీ శ్రీశైలం కుటుంబానికి ప్రభుత్వం ప్రమాద బీమా సౌకర్యంతో సంబంధం లేకుండా 25 లక్షలు ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. శనివారం రాజు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో లైన్మెన్ స్థాయి నుండి పనిచేసే వారు మాత్రమే విద్యుత్ సబ్ స్టేషన్ల ద్వారా ఎల్సి తీసుకునే అర్హత ఉందని తెలిపారు. విద్యుత్ శాఖలో కట్టర్ గా పనిచేస్తున్న సిబ్బందికి ఎల్సి ఇవ్వరాదని నిబంధనలు ఉన్నప్పటికీ స్థానిక ఏ ఈ నిబంధనలకు విరుద్ధంగా పనిచేశాడని తెలిపారు. ఏఈ తో పాటు ఉన్నత స్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో కట్టర్లు విద్యుత్ అగాధంతో మత్యువాత పడుచున్నారని తెలిపారు. మతుని భార్యకు విద్యుత్ శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఈ ని కాపాడేందుకు ఉన్నత స్థాయి అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తూ, మాకు ఎలాంటి సంబంధం లేదని దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. మతుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## బూటకపు ఎన్ కౌంటర్లకు కాంగ్రెస్సే బాధ్యత వహించాలి

### ములుగు ఎస్పీ కనుసన్నల్లోనే ఎన్‌కౌంటర్లు
### బీకే ఏఎస్ఆర్ కార్యదర్శి ఆజాద్ పేరుతో
### మావోయిస్టు లేఖ విడుదల

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ములుగు జిల్లా సహరిద్దు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో భీజాపూర్ పూజారి కాంకేర్‌లో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్లకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం -అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరుతో శనివారం ఒక ప్రకటనల విడుదలైంది. ఏ పార్టీ అధికారంలో ఉన్న రాజ్యం స్వభావం మారదని, ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టుల పై అటు తెలంగాణ, ఇటు చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర పోలీసులు రాజ్యహింసకు తెగబడుతున్నారని తెలిపారు. ములుగు ఎస్పీ పథకం రచించి ఈ ఎన్‌కౌంటర్‌కు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండగల మల్లయ్య

నవతెలంగాణ-తాడ్వాయి

కరువు నెలకొన్న గ్రామాల్లో పంట నష్టం వివరాలు సేకరించాలని, పంటలకు మద్దతు ధరకు అదనంగా కింటాలకు రూ. 500 చెల్లించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కరువును నివారించే ప్రయత్నలు ప్రభుత్వం చేయడం లేదని, దొంగలు పడ్డాక అరు నెళ్లకు కుక్కులు మొరిగినట్లుగా ఉంది సర్కారు తీరు అని తెలిపారు. కేసీఆర్ పొలం బాట పట్టకే సర్కారు పంటల విషయంలో కళ్లు తెరిచిందన్నారు. వడగళ్ళు, ఎండిన పంటలకు ఎకరాకు 25 వెల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో చేస్తానన్న హామీలు వెంటనే అమలు చేయాలి నిలదీశారు. ఎలక్షన్ కోడ్ ఉందని ఉత్తమ్ కుమార్ చావు కబురు చల్లగా చెప్పారని మండిపడ్డారు. ఎలక్షన్ కు ముందు రైతులకు లేనిపోని అమలు గాని హామీలను ఇచ్చి రైతులను దగా చేసిందని ధ్వజమెత్తారు. యాసంగి పంటలకు ఇస్తానన్న బోనస్ కల్పించాలని, కౌలు రైతులకు ఎకరాకు 15 వేల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు.బి అర్ ఎస్ అధికారంలో ఉన్నా, లేకున్నా మాది ఎప్పుడు రైతు పక్షమే అని, రైతుల పక్షాన కేసీఆర్ మాట్లాడితే కాంగ్రెస్ నేతలు ముప్పేట దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో ఒక్క ఎకరా కూడా ఎండలే.. కాంగ్రెస్ వచ్చాకే పంటలు ఎందుతున్నాయి. రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, ఇన్పుట్ సబ్సిడీని అందించి రైతుల ఆదుకోవాలి అన్నారు. కాంగ్రెస్ వచ్చాక రైతుల కళ్ళల్లో కన్నీళ్లు పెరిగాయని, కాంగ్రెస్ హయాంలో దాదాపు 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు మాని రైతుల్ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆలేటి ఇంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి దానక నరసింహారావు, నాయకులు సల్లూరి లక్ష్మణ్, సిద్ధబోయిన వసంతరావు, రజనీకర్ రెడ్డి తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**గోవిందరావుపేట :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ రైతులకు ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లాగవద్దు నరసింహ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్దాలతో ప్రజలను మోసం చేసి గద్దెక్కిన తర్వాత రైతన్నల నడ్డి విరిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక హామీలిచ్చి నెరవేర్చని కాంగ్రెస్‌ను ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. రాబోయే సంస్థాగత ఎన్నికలలో బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు అకి నపల్లి రమేష్, మండల ఉపాధ్యక్షుడు చుక్క గట్టయ్య, ఉద్యమకారులు అజ్మీర సురేష్, ఊట్ల మోహన్, నిమ్మగడ్డ స్వామి , బాలాజీ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాలోతు గాంధీ, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నాం పూర్ణచందర్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



**నవతెలంగాణ-నర్సంపేట**

నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలను విక్రయించే ప్రయత్నం చేస్తున్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలకు వాహనంలో తీసుకొచ్చిన పాఠ్య పుస్తకాలను ఏబీఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. విద్యాసంవత్సరం రాకముందే విద్యార్థుల తల్లిదండ్రులకు అధిక ధరలకు విక్రయించే ప్రయత్నంపై యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే వచ్చే విద్యా సంవత్సరానికిగానూ పాఠ్య పుస్తకాలను విక్రయించి సొమ్ము చేసుకునేందుకు యత్నిస్తున్నారన్నారు. ఈ అక్రమ విక్రయాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, డీఈవో స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలను ముట్టడిస్తామన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు ప్రమోద్, ఏఐఎఫ్‌డీఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, ఏఐఎస్‌బీ జిల్లా కమిటీ సభ్యులు సతీష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ జనజాతర సభకు తరలిన శ్రేణులు








**నవతెలంగాణ-వరంగల్**

తుక్కుగుడలో జరిగే కాంగ్రెస్ జన జాతర సభకు వర్ధన్నపేట నియోజక వర్గం కేంద్రం వర్ధన్నపేట మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరు కుడు వెంకటయ్య ఆధ్వర్యంలో జెండాఊపి బయలు దేరారు. శనివారం సాయింత్రం హైద్రాబాద్ తుక్కుగూడకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ, మల్లికార్జున్‌ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారన్నారు. ఈ సభ వేదికలో కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టో ను ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల సీనియర్ నాయకులు పొలసాని దేవేందర్ రావు, అంబేద్కర్ సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్యకాంగ్రెస్ పార్టీ నాయకులు బిరవెల్లి లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల నాయకులు సినపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు** : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జన జాతర పేరుతో శనివారం తుక్కుగూడ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో 400 మంది కార్యకర్తలు మహాసభకు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జన జాతర మహాసభకు మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు పర్వతగిరి రాజు, కంచ రవికుమార్, నాయకులు బోరిగం స్వామి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, రేవూరి జయపాల్ రెడ్డి, నాయకులు, అలువాల రవి, బయ్య తిరుపతి, ఎంకతాల రవిందర్, అంబటి రాజస్వామి, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

**కమలాపూర్** : హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు శనివారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్ మాట్లాడుతూ హైదరాబాదు తుక్కుగూడలో బహిరంగ సభకు ఏఐసిసి రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే, వంటి అగ్ర నేతలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తౌటం రవీందర్, దేశి నీ ఐలయ్య, పోడేటి బిక్షపతి, పరశురాములు, విజయ, గంధసిరి బిక్షపతి, పుల్ల మహేందర్, శనిరపు రమేష్, ఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**దామెర** : మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాదులోని తుక్కుగూడలో జరుగుతున్న జనజాతర బహిరంగ సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గి రాహుల్ గాంధీ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మేనిఫెస్టోను ప్రకటించడానికి వస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారము మండలం నుండి అనేక మంది కార్యకర్తలు తరలి వెళ్ళినారు . వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, మండల కన్వీనర్ పోలేపాక శ్రీనివాస్, సీనియర్ నాయకుడు దువాసి రాజేందర్, దామెర శంకర్, కిన్నరకోటి, బిక్షపతి, పోచయ్య, పుచ్చకాయల లింగారెడ్డి తదితర కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

**వేలేరు** : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించే జనజాతర సభకు మండల ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మండల అద్యక్షులు కత్తి సంపత్, మండల యూత్ కాంగెస్ అద్యక్షులు సద్దాంహుస్సేన్, మండల ఇంచార్జ్ మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు జుర్రు సంపత్, లక్ష్మణ్ నాయక్, జోడుముంతల సంపత్, రాజ మల్లయ్య ఆధ్వర్యంలో కాగ్రెస్ 14 గ్రామాల కమిటీల ఆద్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలను, ప్రజలను సమీకరించడంతో బారీ మొత్తంలో ప్రజలు తరలివెళ్లారు. గ్రామశాఖ అద్యక్షులు కారం శీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కొయ్యడ శంకర్, అక్కల శంకర్, మండలంలోని అన్ని గ్రామ శాఖల అద్యక్షులు యువజన నాయకులు పాల్గొన్నారు.

**పర్వతగిరి** : వరంగల్ పార్లమెంట్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని వరంగల్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యం లో చలో తుక్కగూడ జన జాతరకు శ్రీనివాస్ నాయక్ జెండా ఊపి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్వతగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త పనిచేసి వరంగల్ పార్లమెంటు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేసే వరకు మనందరం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటిస్తే తప్పని పార్టీ ఆని మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తోందని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా మా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు పాల్గొని సుమారు 300 పైగా మండల ముఖ్య నాయకులు జన జాతర సభకు బయలుదేరి వెళ్లారు.

**కాశిబుగ్గ** : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం హైదరాబాదులోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బహిరంగ సభకు గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. బహిరంగ సభకు తరలి వెళ్ళిన వాహనాలకు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ నుండి 14 లోకసభస్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడుప మహేష్,, జావీద్ సౌరం అభిలాష్, ఈర్ల రాజేందర్, పిట్ట నగేష్, ఆర్మూర్ కుమార్, ల్యగల బిక్షపతి ఓర్సు అంజయ్య,, తదితరులు పాల్గొన్నారు.

**శాయంపేట** : తుక్కుగూడలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ జన జాతర మహాసభకు మండల పరిధిలోని గ్రామాల నుండి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు శనివారం ఐదు ఆర్టీసీ బస్సులలో తరలి వెళ్లారు. బస్సు యాత్రను ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బు ప్రకాష్ రెడ్డి, చల్లా చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, డిటి రెడ్డి, దుబాసి కష్ణమూర్తి, కట్టయ్య, రాజు, రాజేందర్, శ్రీనివాస్, రమేష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

**హనుమకొండ చౌరస్తా** : శనివారం తుక్కగూడలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ మహా జన జాతర సభకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులుఘనపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పింగిలి వెంకట్రావు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు హసన్పర్తి మండలం నుండి బయలుదేరిన జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మారెడ్డి. మాజీ మండల అధ్యక్షులు మదన్ గౌడ్. జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్. మాజీ సర్పంచ్ భగత్. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ తేజ, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు తరలి వెళ్ళినారు.



